

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

గురువారం
19 నవంబర్ 2026

పేజీలు : 8





భద్రాచలం లాడ్జీల్లో ఏం జరుగుతోంది?

భద్రాచలం నవంబర్ 18 (జనంసాక్షి) దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి పుణ్యక్షేత్రానికి నిత్యం వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు సురక్షితమైన వసతి కల్పించాల్సిన బాధ్యత లాడ్జీలు, బడ్జెట్ హోటళ్ల నిర్వాహకులపై ఉంది. అయితే ఇటీవల చోటుచేసుకుంటున్న వరుస ఘటనలు భద్రాచలంలోని కొన్ని లాడ్జీల నిర్వహణ తీరుపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. భక్తుల ప్రాణాలకు, వ్యక్తిగత గోప్యతకు రక్షణ ఉందా? లాడ్జీల్లో నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా? అధికారుల పర్యవేక్షణ ఎక్కడ? అనే ప్రశ్నలు ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారాయి.

- గది అద్దె వివాదం.. యువకుడి మృతి

తాజాగా రామాలయానికి వెళ్లే మార్గంలోని శ్రీ సత్యసాయి రెసిడెన్సీలో గది అద్దె విషయంలో తలెత్తిన వివాదం తీవ్ర విషాదానికి దారితీసింది. లాడ్జీ నిర్వాహకుల దాడిలో తెల్లం శరత్ అనే యువకుడు మృతి చెందినట్లు ఆరోపణలు రావడం పట్టణంలో కలకలం రేపింది. సాధారణంగా గది అద్దె విషయంలో వివాదం తలెత్తితే చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించుకోవాల్సి ఉండగా, భౌతిక దాడులకు దారితీసి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం ఆందోళనకరం. ఈ ఘటన లాడ్జీల్లో **వార్తా లోపలి పేజీలో**

నిరుపేదలకు చేయూత.. పింఛన్లతో ఆర్థిక భరోసా!

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బాలునాయక్



గుడిపల్లి / పి.ఏ.పల్లి,నవంబర్ 18 (జనంసాక్షి): నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.గుడిపల్లి మండలంలో 223 మందికి, పి.ఏ.పల్లి మండలంలో 433 మందికి కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే బాలునాయక్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా అందించే పింఛన్ సొమ్ము పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు,వైద్య ఖర్చులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆర్థికంగా **వార్తా లోపలి పేజీలో**



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే

ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మిర్యాలగూడలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

వార్తా లోపలి పేజీలో



కబ్జా కోరల్లో తిరుమలగిరి తుమ్మకుంట!

ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోని అధికారులు.. కనుమరుగయ్యే ప్రమాదంలో జలవనరు

పి.ఏ.పల్లి,నవంబర్ 18(జనంసాక్షి): నల్లగొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలోని ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణ కు గురవుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన 8,9 డిస్ట్రిబ్యూటర్ కాల్వల సమీపంలో ఉన్న ప్రభుత్వ తుమ్మకుంట క్రమంగా ఆక్రమణకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు విమర్శి స్తున్నారు. తిరుమలగిరి గ్రామంలోని సర్వే నంబర్ 180లో సుమారు **మిగతా 4లో**

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం

భువనగిరి నియోజకవర్గంలో 2,185 మందికి చేయూత పింఛన్లు మంజూరు

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





వలిగొండ / భూదాన్ పోచంపల్లి, నవంబర్ 18 (జనంసాక్షి): అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ, భూదాన్ పోచంపల్లి మండలాల్లో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. వలిగొండ మండలంలో 1,105 మందికి, భూదాన్ పోచంపల్లి మండలంలో 1,080 మందికి కలిపి మొత్తం 2,185 మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పింఛన్లు అందని అర్హులకు ప్రస్తుత ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తోందన్నారు. పింఛన్ల కోసం అర్హులు అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, అర్హత ఆధారంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి **మిగతా 2లో**

జనంసాక్షి

శరత్ కుటుంబానికి అండగా ఉంటాం

న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు
లాడ్జి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి : టీడీపీ ఇన్‌చార్జి కట్రం స్వామిదొర

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 18, జనంసాక్షి:
భద్రాచలంలో లాడ్జి యాజమాన్యం దాడిలో మృతి చెందిన ఆదివాసీ యువకుడు తెల్లం శరత్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా నిలుస్తామని అశ్వారావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కట్రం స్వామిదొర స్పష్టం చేశారు. బుధవారం తొట్టిపంపు గ్రామంలోని శరత్ నివాసానికి చేరుకున్న ఆయన, శరత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కట్రం స్వామిదొర మాట్లాడుతూ చిన్న వయసులోనే శరత్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఒక ఆదివాసీ యువకుడి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి, లాడ్జి యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేసి



బాధ్యులను అరెస్టు చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

న్యాయం జరిగే వరకు పోరాటం

శరత్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు రాజకీయాలకు అతీతంగా అండగా ఉంటామని నాయకులు పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోతే వారి తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు పానుగంటి రామారావు, ప్రధాన కార్యదర్శి కుంజా వెంకటేష్, తెల్లం రామారావు, మాజీ ఎంపీపీ సున్నం లలిత తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం

చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవోలు జలంధర్ రెడ్డి, విజయ, తహసీల్దార్లు దశరథ, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు గరిసె రవి, పాక మల్లేష్ యాదవ్, సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని, జూలూరు పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన అవసరం: ఎంఈఓ జి.వెంకట్

రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైన ముచ్చర్ల జాస్తిపల్లి విద్యార్థి ఎస్.కె.నేహాన్ పాషా

?కామేపల్లి, నవంబర్ 18 (జనం సాక్షి):
ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఎన్నికల ప్రక్రియ పట్ల విద్యార్థి దశ నుంచే పూర్తి అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) జి.వెంకట్ అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాలల్లోని 9, 10వ తరగతి విద్యార్థుల కోసం ‘ఎలక్టోరల్ లిటరసీ క్లబ్’ (ఈఎల్సీ) ఆధ్వర్యంలో ఇటీవల కొత్తగూడెంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ‘సరైన ఓటర్ల జాబితా – దాని ప్రాముఖ్యత’ అనే అంశంపై వ్యాసరచన పోటీతో పాటు, ఓటర్ల జాబితా తయారీ, ఈవీఎం, వీవీప్యాట్ పనితీరుపై క్విజ్ పోటీలు జరిగాయి. జిల్లా స్థాయిలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయగా, కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన



పదో తరగతి విద్యార్థి ఎస్.కె.నేహాన్ పాషా వ్యాసరచన పోటీలో జిల్లా స్థాయిలో నాలుగవ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థి నేహాన్ పాషాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు

పర్యావరణ పరిశోధనలో బూర్గంపహాడ్ మహిళకు డాక్టరేట్

కొండపల్లి రజనీకి డాక్టరేట్ ప్రదానం

బూర్గంపహాడ్ నవంబరు 18 (జనంసాక్షి)



బూర్గంపహాడ్ మండలానికి చెందిన కొండపల్లి రజనీ ఉన్నత విద్యారంగంలో అరుదైన ఘనత సాధించారు. ఖమ్మంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ)గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమెకు చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. తెలంగాణలోని ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనుల వల్ల ప్రభావితమైన నేలల పర్యావరణ పునరుద్ధరణలో మొక్కల పెరుగుదలకు దోహదపడే సూక్ష్మజీవుల అనుకూలత, సామర్థ్యాలపై ఆమె పరిశోధన చేపట్టారు. ఈ అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన అనంతరం విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్‌ను ప్రకటించింది. పర్యావరణ పరిరక్షణ, గనుల ప్రభావానికి గురైన భూముల పునరుద్ధరణకు ఉపయోగపడే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించడం విశేషంగా నిలిచింది. బూర్గంపాడు ప్రాంతానికి చెందిన రజనీ ఈ ఘనత సాధించడంపై కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

టేకుల తండా పాఠశాల పనితీరుపై

ఎంపీడీవో ప్రశంసలు

కామేపల్లి, నవంబర్ 18 (జనంసాక్షి):



మండలంలోని టేకుల తండా గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో ధారావత్ సోమ్ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మరియు పాఠశాల నిర్వహణపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, విద్యార్థులతో పాఠాలు చదివించి వారి నోటు పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన ప్రగతిని చూసి ముగ్ధులైన ఆయన, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తరగతి గదులను ఆకర్షణీయమైన టీఎల్ఎం మెటీరియల్‌తో తీర్చిదిద్దడం, పాఠశాల ఆవరణలో జాతీయ నాయకుల చిత్రపటాలతో పాటు బంజారా జాతి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే చిత్రాలను ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ వినూత్న ఆలోచనలతో పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఉపా ధ్యాయుడు సభావత్ కిషన్‌ను ఎంపీడీవో ప్రత్యేకంగా ప్రశంసిం చారు. అనంతరం మధ్యాహ్న భోజనం తయారీ విధానాన్ని పరి శీలించి, నాణ్యతపై సూచనలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంట నిర్మాణానికి ముగ్గ పోయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరపలా రెడ్డి, ఉపసర్పంచ్ లకావత్ నందా, ప్రధానోపాధ్యా యులు టి. వీరన్న, ఉపాధ్యాయులు ఎం. రాజా, ఎస్. కిషన్, ఏపీఓ ఎ. శ్రీరాణి, పంచాయతీ కార్యదర్శి కె. విజయ, టెక్నికల్ అసిస్టెంట్ ఎ. బావుసింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్. కోటేశ్వరరావు, పంచాయతీసిబ్బందిహాథిరామ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ అండ

○ ఉద్యోగులంతా ఐక్యంగా, సంఘటితంగా ముందుకు సాగాలి ○ టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు

ఖమ్మం, నవంబర్ 18 (జనంసాక్షి):
జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో పనిచేస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఎదుర్కొంటున్న ఉద్యోగపరమైన, పరిపాలనా సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ యూనియన్ పూర్తి అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. బుధవారం ఖమ్మంలోని టీఎన్జీవోస్ కార్యాలయంలో టీహెచ్‌డబ్ల్యూవోస్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన జిల్లాస్థాయి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పేద విద్యార్థుల విద్య, వసతి, భోజనం, ఆరోగ్యం వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఒత్తిడితో కూడిన విధులు నిర్వర్తిస్తున్న వీరి హక్కులు, ఆత్మగౌరవం కాపాడేందుకు యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. జిల్లాస్థాయి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, ఉద్యోగులంతా ఐక్యంగా ఉంటూ తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమస్యలను క్రమబద్ధంగా, ఆధారాలతో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. హక్కులతో



పాటు విధి నిర్వహణలో బాధ్యతలు కూడా ముఖ్యమని గుర్తుచేశారు.
ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ.. ఉద్యోగులకు సరైన సాంకేతిక సదుపాయాలు, స్పష్టమైన మార్గదర్శకాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎఫ్ఆర్ఏఎస్ హాజరు నమోదులో ఎదురవుతున్న సాంకేతిక లోపాలు, యూడబ్ల్యూహెచ్ఎంఎస్ సాఫ్ట్‌వేర్‌లో డేటా నమోదు మరియు ఇండెంట్ ఇబ్బందులపై చర్చించారు. అలాగే సెంట్రల్ పర్చేస్ ద్వారా సరుకుల సరఫరాలో జాప్యం, కొత్త ధరలతో పాత మెనూ అమలు కష్టాలు, నూతన మెనూ రూపకల్పనతో పాటు ఉద్యోగుల సర్వీస్ మ్యాటర్స్, పదోన్నతులు, ఇంక్రిమెంట్లు, అదనపు పని ఒత్తిడి తదితర క్షేత్రస్థాయి సమస్యలను పలువురు అధికారులు సమావేశం దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకరాచారి, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు డి. రాజ్‌కుమార్, టీహెచ్‌డబ్ల్యూవోస్ ఫోరం జిల్లా కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, కోశాధికారి కంభం తిరుపతిరావు, నాయకులు పి. హనుమంతరావు, మెట్టు వీరన్న, చింతకాయల కృష్ణ, విజయ, బజ్జూరి వెంకటేశ్వర్లు, కే. వీరభద్రరావు, కే. వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, జోష్నా, నాగమణి, మల్లారెడ్డి, బాలాజీ, బాలు తదితరులతో పాటు వివిధ సంక్షేమ శాఖల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదలకు వరం కామేపల్లి పీహెచ్‌సీ..

సాధారణ ప్రసవంతో మగబిడ్డ జననం

ఖరీదైన వైద్యానికి దీటుగా పైసా ఖర్చు లేకుండా మెరుగైన సేవలు

డాక్టర్ సుదీప్, వైద్య సిబ్బంది సేవలను కొనియాడుతున్న స్థానికులు



కామేపల్లి, నవంబరు 18(జనంసాక్షి):
కార్పొరేట్ స్థాయిలో వైద్యం అత్యంత ఖరీదుగా మారిన ప్రస్తుత తరుణంలో కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యులు, సిబ్బంది పేదలకు నిజమైన దేవుళ్లుగా నిలుస్తున్నారు. అన్ని రకాల వైద్య సేవలను పైసా ఖర్చు లేకుండా ఉచితంగా అందిస్తూ, ముఖ్యంగా గర్భిణులకు కొండంత భరోసా కల్పిస్తున్నారు. ఈ క్రమంలో పలువురు మహిళలకు సురక్షితమైన సాధారణ ప్రసవాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.తాజాగా బుధవారం మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన పడిగ నాగరాజు భార్య కల్యాణి (26) పురిటినొప్పులతో కామేపల్లి పీహెచ్‌సీలో చేరారు. డాక్టర్ సుదీప్ ఆధ్వర్యంలో స్టాఫ్ నర్సులు పద్మ, దీన, ఆశా కార్యకర్తలు పుష్ప, స్వరూప ఎంతో శ్రద్ధతో ఆమెకు సాధారణ ప్రసవం నిర్వహించగా మధ్యాహ్నం 12.40 గంటలకు 2.7 కిలోల బరువున్న పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు.శిశువుకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడంతో పాటు అవసరమైన జీరో డోస్ టీకాలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సుదీప్ తెలిపారు. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సాధారణ ప్రసవాలు చేస్తున్న పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందికి బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



నిరుపేదలకు చేయూత.. పింఛన్లతో ఆర్థిక భరోసా!

అండగా నిలుస్తూ ఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడు తుందని పేర్కొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్లు,సన్నబియ్యం పంపిణీ,కొత్త రేషన్ కార్డులు, రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ వంటి పథకాలతో ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వివరించారు.

ప్రజలకు చేరువలోనే ప్రభుత్వ కార్యాలయాలు

గతంలో మిర్యాలగూడలో ఉన్న ఆర్డీఓ కార్యాలయాన్ని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని దేవరకొండకు తీసుకు వచ్చినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. అదేవిధంగా ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో గుడిపల్లి,కొండమల్లేపల్లి,నేరేడుగొమ్ము మండలాల్లో సుమారు రూ.15 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయ సముదాయాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.

కొండమల్లేపల్లిలో వాహనాల రిజిస్ట్రేషన్ కార్యాలయం

కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ కోసం గతంలో ప్రజలు మిర్యాలగూడకు వెళ్లాల్సి వచ్చేదని,ఈ ఇబ్బందులను తొలగించేందుకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోనే వాహనాల రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.దీంతో ప్రజలకు ప్రయాణ భారం,సమయం,ఖర్చు తగ్గుతాయని పేర్కొన్నారు.దేవరకొండ నియోజకవర్గంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ,ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు,ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నెర్మటి సతీష్ రెడ్డి,మావిల్ల లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏ.వి.రెడ్డి,తేర సత్యనారాయణ రెడ్డి,వంగాల ప్రతాప్ రెడ్డి,వీరబోయిన ఎల్లయ్య యాదవ్,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మద్దిమడుగు రామస్వామి,ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్,పి.ఏ.పల్లి,గుడిపల్లి మండలాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తూటిపల్లి సత్తెమ్మ నాగేష్,సూరబోయిన శ్రీనివాసులు,పి.ఏ.పల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉమ్మడి మండలం సర్పంచులు,లబ్ధిదారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల సేవకు

ఆర్వో ప్లాంట్ విరాళం

దాతృత్వంతో అందరి ప్రశంసలు అందుకున్న తడుపునూరి దయానంద్ కుటుంబం



దేవరకొండ, నవంబర్ 18(జనంసాక్షి)
భక్తుల సేవే భగవంతుని సేవ అనే సంకల్పంతో తడుపునూరి దయానంద్ కుటుంబ సభ్యులు శ్రీ అయ్యప్ప సేవా సదన్‌కు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను విరాళంగా అందించారు. అయ్యప్ప దీక్ష స్వాముల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పద్మశ్రీ కుటుంబ సభ్యులు అందించిన ఈ సహకారం అభినందనీయమని పలువురు కొనియాడారు. అభిలాష్, ఆయన ధర్మపత్ని వర్ష, కుమార్తె జాహ్నవి సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పద్మశ్రీ ప్రారంభించగా, అనంతరం చంద్రమౌళి గురుస్వామి బటన్ నొక్కి ప్రారంభించారు.భక్తుల సౌకర్యం కోసం ముందుకొచ్చి సేవాభావాన్ని చాటుకున్న దాత కుటుంబానికి శ్రీ అయ్యప్ప సేవా ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నక్క వెంకటేష్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు సోమ నరేందర్, సహాయ కార్యదర్శి తాడిచెట్టు గిరిధర్, మోర శ్రీదేవి, గుర్రం విజయలక్ష్మి, మాకం సువర్ణ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

అర్హులైన ప్రతి ఒక్కరికీ బీమా పథకం వర్తించేలా విస్తృత ప్రచారం కల్పించాలి:ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

నవంబర్ 19 నుంచి డిసెంబర్ 19 వరకు గ్రామాల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమం

తిరుమలాయపాలెం, నవంబర్ 18(జనంసాక్షి)
ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని మండలంలో పకడ్బందీగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ సూచించారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ దీపికలు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు నెల రోజుల పాటు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో నిరంతరంగా ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఆధార్ కార్డు కలిగి ఉండి, 59 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరినీ ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం కింద నమోదు చేయాలని సూచించారు.గ్రామస్థాయిలో ప్రజలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని, అర్హులెవరూ నమోదు ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ దీపికలు సమన్వయంతో పనిచేస్తూ ఇంటింటికీ సమాచారం చేరవేయాలని కోరారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్దేశిత గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, ఏపీఎం సత్యనారాయణ రాజు, అంగన్వాడీ సూపర్వైజర్లు లక్ష్మి, కవిత, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ దీపికలు, వీపీఏలు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భద్రాచలం లాడ్జీల్లో ఏం జరుగుతోంది?

- భక్తుల భద్రతకు భరోసా ఏదీ? - వరుస ఘటనలతో పుణ్యక్షేత్రంలో ఆందోళన.
- లాడ్జీల నిర్వహణపై అనేక అనుమానాలు.. నిబంధనలు అమలవుతున్నాయా?
- అధికారుల పర్యవేక్షణ ఏదీ? - ఘటనలు జరిగినప్పుడే తనిఖీలా..
- నిరంతర నిఘా ఎప్పుడు?
అతిథుల భద్రతపై మరోసారి చర్చకు తెరలేపింది.
- గతంలోనూ గోప్యతకు భంగం

2025 ఏప్రిల్‌లో భద్రాచలంలోని శ్రీ రఘురామ్ రెసిడెన్సీలో ఓ జంటకు సంబంధించిన ప్రైవేటు దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించి, వాటిని బయటపెడతామంటూ బెదిరించి రూ.60 వేలు వసూలు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ ఘటన లాడ్జీల్లో బస చేసే వారి వ్యక్తిగత గోప్యత ఎంతవరకు భద్రంగా ఉందనే ప్రశ్నను లేవనెత్తింది. భక్తులకు వసతి కల్పించే కేంద్రాలే ఇలాంటి ఆరోపణలకు వేదిక కావడం పుణ్యక్షేత్ర ప్రతిష్ఠకు ఇబ్బందికరంగా మారుతోంది.

- నిబంధనలు అమలవుతున్నాయా?

పట్టణంలోని లాడ్జీలు, బడ్జెట్ హోటళ్లలో గదులు కేటాయించే సమయంలో అతిథుల గుర్తింపు పత్రాలను సక్రమంగా పరిశీలిస్తున్నారా? వారి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేస్తున్నారా? సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పనిచేసేలా చూస్తున్నారా? సిబ్బంది వ్యవహారశైలిపై యాజమాన్యాలు పర్యవేక్షణ చేస్తున్నాయా? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా రహస్య కెమెరాల ఏర్పాటు, మహిళలు, యువతుల భద్రతకు ముప్పు కలిగించే చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, దొంగతనాలు, మోసాలపై ప్రత్యేక నిఘా ఉండాల్సిన అవసరం ఉంది.

- ఘటన జరిగినప్పుడే హడావుడి ఎందుకు?

ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగినప్పుడు పోలీసులు స్పందించి విచారణ చేపట్టడం సహజం. అయితే ఘటనలు చోటుచేసుకున్న తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే వాటిని నివారించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టడం ముఖ్యమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కీలక ఘటనలు వెలుగులోకి వచ్చిన సమయంలో మాత్రమే తనిఖీలు నిర్వహించి, ఆ తర్వాత యథావిధిగా వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఆకస్మిక తనిఖీలు చేపడితేనే అక్రమాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుందని పట్టణవాసులు అభిప్రాయపడుతున్నారు.



- అధికారులు ఇప్పటికైనా మేల్కొనాలి.

భద్రాచలం పట్టణంలోని లాడ్జీలు, బడ్జెట్ హోటళ్ల అనుమతులు, నిర్వహణ ప్రమాణాలను సంబంధిత అధికారులు సమీక్షించాలి. అతిథుల గుర్తింపు పత్రాల నమోదు, సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది వివరాలు, అగ్నిమాపక భద్రత తదితర అంశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. నిబంధనలు ఉల్లంఘించే నిర్వాహకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. మహిళలు, కుటుంబాలతో వచ్చే భక్తులకు సురక్షిత వసతి కల్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు స్వామివారి దర్శనంతో పాటు ప్రశాంతమైన, సురక్షితమైన వసతిని ఆశిస్తారు. కొందరు లాడ్జీ నిర్వాహకులపై వస్తున్న ఆరోపణలు మొత్తం పట్టణ ప్రతిష్ఠకు భంగం కలిగించకూడదు. తాజా ఘటననైనా అధికారులు తీవ్రంగా పరిగణించి లాడ్జీల నిర్వహణపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలి. భక్తుల భద్రత, మహిళల గోప్యత, పుణ్యక్షేత్ర ప్రతిష్ఠను కాపాడేందుకు ఇకనైనా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని భక్తులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే

ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మిర్యాలగూడలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ



మిర్యాలగూడ (జనంసాక్షి):
అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని మినీ రవీంద్ర భారతి వేదికగా బుధవారం నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలకు చెందిన 2,200 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వారికి చేయూత పింఛన్లు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి జీవనానికి అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కబ్జా కోరల్లో తిరుమలగిరి తుమ్మకుంట!



6 ఎకరాల 32 గుంటల విస్తీర్ణంలో ఈ తుమ్మకుంట ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వర్షపు నీటితో నిండి ఉండే ఈ కుంట మూగజీవాలకు తాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడుతూ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు.అయితే ప్రస్తుతం కుంట పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు సుమారు 1 ఎకరం 24 గుంటల మేర భూమిని ఆక్రమించి,మట్టితో పూడ్చి చదును చేసి వ్యవసాయ భూమిగా మార్చుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.రాజకీయ పలుకుబడి కలిగిన కొందరు వ్యక్తులు కుంట భూమిని ఆక్రమిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే దశాబ్దాల చరిత్ర కలిగిన తిరుమలగిరి తుమ్మకుంట పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, పంచాయతీ అధికారులు స్పందించి సర్వే నంబర్ 180లోని కుంట భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులు నిర్ధారించాలని కోరుతున్నారు.ఆక్రమణకు గురైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని కుంట చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని,భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రభుత్వ జలవనరులను కాపాడి మూగజీవాలకు తాగునీరు,రైతులకు భూగర్భ జలాల ప్రయోజనం కల్పించేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మట్టిలో మలచిన శాంతి స్వరూపం

తుర్కపల్లి, నవంబర్ 18 (జనంసాక్షి)
మట్టి లో మలచిన శాంతి స్వరూప విగ్రహం మట్టితో తయారు చేయడం అభినందనీయమని ఎస్ఐ శివకృష్ణ అన్నాడు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన తరిగొప్పుల భాస్కర్ సూర్య మట్టితో తయారుచేసిన బుద్ధుని విగ్రహాన్ని ఎస్ఐకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై శివకృష్ణ మాట్లాడుతూ ప్రకృతికి హాని కలిగించే వస్తువులకు దూరంగా ఉంటూ పర్యావరణ హితమైన మట్టి కళావృత్తులను ప్రోత్సహించాలని అన్నారు. మట్టి బొమ్మల తయారీ అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది ఒక పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న గొప్ప కళ అని అన్నారు. కుమ్మరి కలను కాపాడడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెండెం రవి, జర్నలిస్టు బేతాళ హరిబాబు, పంతం భాస్కర్ పాల్గొన్నారు.

పాల్వంచలో అక్రమ మట్టి దందా కలకలం

అధికారుల ముందే లారీ వదిలేసి పరారైన యజమాని, డ్రైవర్!

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 18, (జనంసాక్షి);
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో ప్రభుత్వ సంపదను అక్రమంగా తరలిస్తున్న మట్టి దందా వెలుగు చూసింది. సీతారామ ప్రాజెక్ట్ ప్రాంతం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో రెవెన్యూ, ఫారెస్ట్, పోలీస్ శాఖల అధికారులు సంయుక్తంగా బుధవారం రంగంలోకి దిగారు. పాల్వంచ పరిధిలోని 8వ డివిజన్‌లో మట్టిని తరలిస్తున్న లారీని అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ మార్గం ద్వారా 20కి పైగా ట్రిప్పుల మట్టిని తరలించినట్లు స్థానికంగా తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.



అధికారుల ఎదుటే పరారీ..
అధికారులు హకవునా సంఘటన స్థలానికి చేరుకోవడాన్ని గమనించిన లారీ యజమాని, డ్రైవర్ వాహనాన్ని నడిపేందుకు డ్రైవర్ అందుబాటులో లేకపోవడంతో.. చివరకు లారీని రోడ్డుపైనే వదిలి అక్కడి నుంచి పరారయ్యారు.

మూడు శాఖల అధికారుల నిరీక్షణ..
స్వాధీనం చేసుకున్న లారీని సురక్షిత ప్రాంతానికి లేదా డిపోకు తరలించేందుకు డ్రైవర్ అందుబాటులో లేకపోవడంతో అధికారులకు చుక్కెదురైంది. లారీని అక్కడినుంచి కదిలించేందుకు వీలుకాక, ఏకంగా మూడు శాఖల అధికారులు మూడున్నర గంటల పాటు అక్కడే ఉండి లారీకి కాపలా కాయాల్సిన విచిత్ర పరిస్థితి ఏర్పడింది.

ప్రశ్నార్థకంగా మారిన భద్రత..
ప్రభుత్వ సంపద ఈ విధంగా పగలు రాత్రి తేడా లేకుండా అక్రమంగా తరలిపోతుంటే దీనికి బాధ్యులెవరు? కేవలం చిన్న స్థాయి డ్రైవర్లే కాకుండా ఈ మట్టి దందా వెనుక అసలు సూత్రధారులు ఎవరనే దానిపై ఇప్పుడు పాల్వంచలో తీవ్ర చర్చనీయాంశమైంది. పరారైన లారీ యజమాని, డ్రైవర్‌లపై అధికారులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ

నేరేడుచర్ల నవంబర్ 18 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్లకు సంబంధించి మంజూరు అయిన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం,గురువారం ఉదయం 10:00 గంటలకు హుజూర్ నగర్ కౌండిన్య ఫంక్షన్ హాల్లో పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేయనున్నారని.కావున నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా చేయూత పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులందరూ సకాలంలో కార్యక్రమానికి హాజరై ధ్రువీకరణ పత్రాలను స్వీకరించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తెలిపారు.



శ్రీనివాస కాలనీ శివాలయంలో గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రమదానం.. హాజరైన రమేష్ రాథోడ్

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 18,(జనంసాక్షి):
పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనివాస కాలనీ శ్రీ శివాలయంలో గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక శుభ్రత కార్యక్రమం (శ్రమదానం) నిర్వహించారు.గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు, స్థానికులు ఆలయ పరిసరాలను పూర్తిగా శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, మొక్కల చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను ఏరివేశారు.
ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ.. దేవాలయాలు, పవిత్ర ప్రదేశాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం భక్తుల ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక వాతావరణానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. “పరిశుభ్రమైన పరిసరాలు ? ఆరోగ్యకరమైన సమాజం” అనే ప్రధాన లక్ష్యంతో గ్రీన్ ఎర్త్ సొసైటీ ఈ సేవా కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, సమాజహితం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ ఎర్త్ సొసైటీ సభ్యులు నునవత్ అఖిల్, శనిగరపు సతీష్, చల్ల వెంకట్రావు, ప్రసాద్, వంశీ, ఆలయ పూజారి నరేష్‌తో పాటు పలువురు స్థానిక యువకులు అత్యుత్సాహంతో పాల్గొని సేవాభావం చాటుకున్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం , ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ డిపిఓ యాదగిరి

తుంగతుర్తి నవంబర్ 18 (జనంసాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ జీవిత భీమ పథకం కింద ప్రతి కుటుంబానికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని దీంతో అర్హులైన వారందరికీ ఐదు లక్షల బీమా అందిస్తున్నట్లు తుంగతుర్తి నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు, ఇందిరమ్మ జీవిత బీమా పథకం కింద నియోజకవర్గంలోని ఆరు మండలాలలో మూడు విడతలుగా అర్హులను ఎంపిక చేసి వారికి ఐదు లక్షల జీవిత బీమా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు, అర్హుల ఎంపిక మూడు విడతలుగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు, ఇందిరమ్మ జీవిత బీమా పథకం కింద ప్రతి కుటుంబంలో సంపాదించే ఒక వ్యక్తి పేరిట భీమా నమోదు చేస్తామని తెలిపారు, కుటుంబంలో ఒకరికి మించి సంపాదిస్తున్న ఒకరికే నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు, ఎవరిని ఎంపిక చేయాలనేది కుటుంబ సభ్యులు నిర్ణయించుకోవాలని అన్నారు,దీంతో ప్రతి గ్రామస్థాయిలో ప్రత్యేక శిబిరాలు, పంచాయతీలు, రేషన్ షాపుల ద్వారా లేదా అధికారులు నేరుగా ఇళ్లకు వచ్చి వివరాలు సేకరించాలని అన్నారు, అర్హులైన లబ్ధిదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు బ్యాంక్ ఖాతా వివరాలు నామిని వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు, ఈ మేరకు ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు అప్రమత్తంగా ఉండి జీవిత బీమా వివరాలను సేకరించి ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విలేజ్ రెవెన్యూ అధికారులు తోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సాగర్ జలాల తరలింపుపై తెలంగాణ ప్రభుత్వం మౌనం వీడాలి!

నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నీటిని ఏపీకి తరలించే ప్రయత్నాలను అడ్డుకోవాలి : మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ(జనంసాక్షి):
సాగర్ జలాల అక్రమ తరలింపు పై తెలంగాణ ప్రభుత్వంమౌనం వీడి సాగర్ నీటిని ఎపి కి తరలించే ప్రయత్నాలను అడ్డుకోవాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు అన్నారు . బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఎన్నికల హామీల ప్రతులను చించి చెత్తబుట్టలో వేసి నిరసన తెలిపారు.

తెలంగాణ నీటి హక్కులను కాపాడాలి



నాగార్జునసాగర్ డ్యామ్‌లోని డెడ్ స్టోరేజీ నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలించే ప్రయత్నాలను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అడ్డుకోవాలని భాస్కర్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతుల సాగునీటి అవసరాలను, రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి నీటిని తరలించేందుకు ప్రయత్నించడం సమంజసం కాదన్నారు. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర నీటి హక్కులను, రైతుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎండీ యూసుఫ్, దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

ప్రతి పంటలో క్షేత్ర దినోత్సవ కార్యక్రమం

చింతలపాలెం(జనంసాక్షి)



చింతలపాలెం మండలంలో ప్రస్తుత రబీ(యాసంగి) సీజన్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు అధిక నీటి అవసరమున్న వరి మరియు మొక్క జొన్న పంట విస్తీర్ణాన్ని తగ్గించి,తక్కువ నీటితో సాగు చేయగల పెసర,మినుము, బొబ్బర్లు,కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వ్యవసాయ అధికారులు సూచించారు.ఈ మేరకు తమ్మారం గ్రామములో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించబడింది. అధికారులు మాట్లాడుతూ,ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో అధిక విస్తీర్ణంలో వరి పంట సాగు చేయడం వల్ల నీటి కొరత ఏర్పడి రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. అందువల్ల అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని వరి విస్తీర్ణాన్ని తగ్గించి పెసర, మినుము, బొబ్బర్లు,కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా రైతులు ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు.అలాగే ప్రతి పంటలో అధిక సాంద్రత మరియు దగ్గరి సాళ్లలో ప్రత్తి సాగు చేయటం వలన కలిగే ఉపయోగాలు క్షేత్ర ప్రదర్శనలో వివరించటం జరిగింది.మండలంలో ని ప్రతి గ్రామంలో రైతు అవగాహన సమావేశాలు నిర్వహించి,ఎల్‌నినో పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక,నీటి పొదుపు పద్ధతులపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు,రైతులందరూ వ్యవసాయ శాఖ సూచనలను పాటించి,స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుని అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని అధికారులు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం హుజుర్నగర్ శాస్త్రవేత్త చంద్ర శేఖర్,మండల వ్యవసాయ అధికారి డి.శశాంక్,వ్యవసాయ విస్తరణ అధికారి భవన్,గ్రామా సర్పంచ్ కర్ణం హనుమయ్య ,ఉప సర్పంచ్ శంబి రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ప్రజా ప్రభుత్వ అండ

రూ. 21,000 సీఎంఆర్ఎఫ్ (సిఎంఆర్) చెక్కు పంపిణీ.

ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి గారి సహకారంతో బాధితుడికి ఆర్థిక భరోసా

చెక్కును అందజేసిన కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి



పెద్దవూర, నవంబర్ 18 (జనంసాక్షి)
ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. నాగార్జున సాగర్ గౌరవ శాసనసభ్యులు శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి గారి ప్రత్యేక సహకారంతో, పెద్దవూర మండలం పోతునూరు గ్రామ పంచాయతీకి చెందిన పందుల నరసింహ గారికి మంజూరైన రూ. 21,000/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్) చెక్కును బుధవారం పంపిణీ చేశారు.జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శ్రీ కర్నాటి లింగారెడ్డి హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మరియు పెద్దవూర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాకుల సాయికుమార్ యాదవ్ చేతుల మీదుగా బాధితుడు పందుల నరసింహకు ఈ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో భరోసానిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను నేరుగా ఇంటి వద్దకే చేర్చడంలో ప్రజా ప్రభుత్వం ముందుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబర్ చిలువేరు శివ, బొడ్డు ఏసు, రేపాకుల సతీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోదాడ ఆర్డీవో కార్యాలయంలో

న్యాయ అవగాహన సదస్సు

కోదాడ టౌన్ నవంబర్ 18 (జనంసాక్షి);
జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా బుధవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు న్యాయ సేవలు,వివిధ చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జడ్జి కె.సురేష్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ క్రిమినల్,సివిల్ మరియు రెవెన్యూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు సైతం తమ హక్కుల కోసం కోర్టును ఆశ్రయించవచ్చని,వారికి న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పూర్తిగా ఉచిత న్యాయ సలహాలు,న్యాయ సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ రెవెన్యూ చట్టాలు,కుటుంబ చట్టాలు, భూ సమస్యల పరిష్కార మార్గాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, తహసిల్దార్ సంతోష్ కుమార్,న్యాయ వాదులు తమ్మినేని హనుమంతరావు, ఉయ్యాల నరసయ్య,కోడూరు వెంకటేశ్వరరావు,మంద వెంకటేశ్వర్లు,సామా నవీన్ కుమార్,దుగ్గి వెంకటేష్ రెవెన్యూ సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

పెద్దవూర మండలంలో ఘనంగా

నూతన 'చేయూత' పెన్షన్ల పంపిణీ

- లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు!
- 598 మందికి మంజూరు చేసిన ప్రభుత్వం
- అధ్యక్షత వహించిన మండల ప్రత్యేక అధికారి వి. సతీష్

పెద్దవూర నవంబర్ 18 (జనంసాక్షి)
పెద్దవూర మండల కేంద్రంలో బుధవారం నూతన చేయూత పెన్షన్ల మంజూరి ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల ప్రత్యేక అధికారి శ్రీ వి. సతీష్ గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకకు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు.ఈ కార్యక్రమానికి నల్గొండ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జటావత్ కృష్ణ నాయక్ విచ్చేశారు. వీరితో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, మండల తహసీల్దారు మండల పంచాయతీ అధికారి, సమస్త పంచాయతీ కార్యదర్శులు మరియు నూతన పెన్షన్ లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

మండలానికి మంజూరైన పెన్షన్ల వివరాలు:
ఈ విడతలో పెద్దవూర మండలానికి మొత్తం 598 నూతన పెన్షన్లు మంజూరయ్యాయి. కేటగిరీల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:
వితంతువులు: 301, వికలాంగులు: 217, ఒంటరి మహిళలు: 71
కల్లుగీత కార్మికులు: 9, చేనేత కార్మికులు: 0
ఈ సందర్భంగా అధికారులు లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరి ఉత్తర్వులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ చేయూత పథకం ద్వారా నిరుపేదలకు, ఆపన్నులకు ఆర్థిక భరోసా లభిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. నూతన పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



అంగడిపేటకు 23 నూతన చేయూత పింఛన్లు మంజూరు

అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం: సర్పంచ్ రమావత్ చిరంజీవి



పి.ఏ.పల్లి,నవంబర్ 18(జనంసాక్షి):
పి.ఏ.పల్లి మండలం అంగడిపేట గ్రామ పంచాయతీ పరిధిలో 23 నూతన చేయూత పింఛన్లు మంజూరైనట్లు గ్రామ సర్పంచ్ రమావత్ చిరంజీవి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ప్రతి నెలా అందే పింఛన్ సొమ్ము నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుందని, నిత్యావసరాలు,వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామపంచాయతీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా పింఛన్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి,సహకరించిన దేవర కొండ శాసన సభ్యులు బాలు నాయక్ కు,ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యామ్నాయ సాగుతోనే ఎల్‌నినోకు చెక్

నీటి సంరక్షణ, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన



కామేపల్లి నవంబర్ 18 (జనంసాక్షి): ప్రతికూల వాతావరణ పరిస్థితులను సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు రైతులు ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికలను అమలు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. సాతానిగూడెం గ్రామంలో బుధవారం ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ ప్రణాళిక మరియు 'ఖేతీ బచావో అభియాన్'పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటలను సంరక్షించుకోవాల్సిన్నారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల మార్పిడి చేపట్టాలని, తక్కువ కాలంలో దిగుబడినిచ్చే స్వల్పకాలిక రకాలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు మరియు అంతర పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా రెడ్యా, డీడీఏ (ఎఫ్‌టీసీ) ఽ పీడీ ఆత్మ శ్రీమతి బి. సరిత, ఖమ్మం ఇన్‌చార్జ్ ఏడీఏ శ్రీమతి వాణి, ఏవో (ఎఫ్‌టీసీ) శ్రీమతి అరుణ కుమారి, మండల వ్యవసాయ అధికారి బి. తారా దేవి, ముచ్చర్ల ఏఈవో జి. దీపక్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సీహెచ్. లావణ్య పాల్గొన్నారు. వీరితో పాటు రైతులు ఎస్. వీరబాబు, కె. నరసింహారెడ్డి, జె. వెంకటేశ్వర్లు, ఎ. వెంకటే శ్వర్లు, కె. బిక్షం, కె. రామయ్య, కె. రమేష్, కె. బుచ్చయ్య, డి. శివకృష్ణ, డి. బ్రహ్మము, టి. సీతయ్య, ఎం. బసవయ్య తదితరులు హాజరయ్యారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు దరఖాస్తుల స్వీకరణ

మున్సిపల్ కమిషనర్ నాగరాజు



నేరేడుచర్ల నవంబర్ 18 (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల అర్హులకు రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తుంది.ఈ పథకానికి సంబంధించి నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో దశల వారీగా వార్డుల ప్రజలకు దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తెలిపారు.మొదటి విడతలో నవంబర్ 19 నుండి 28 వరకు మున్సిపల్ కార్యాలయంలో 2, 3, 9, 10, 11 వార్డులకు చెందిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.రెండో విడతలో నవంబర్ 29 నుండి డిసెంబర్ 8 వరకు వెంకటరమ థియేటర్‌లో 4, 12, 13 వార్డులకు,మార్కెట్ కార్యాలయంలో 5, 14, 15 వార్డులకు చెందిన వారి దరఖాస్తులు తీసుకుంటారు. మూడో విడతలో డిసెంబర్ 9 నుంచి 18 వరకు మరియానంద పాఠశాలలో 1, 6, 7, 8 వార్డులకు చెందిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.కావున 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల అర్హులైన ప్రజలు తమ వార్డుకు కేటాయించిన కేంద్రంలో నిర్దీష్ట తేదీల్లో దరఖాస్తులు సమర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

హుజూర్ నగర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో

విస్తృత దాడులు

- మేళ్లచెరువు మండలం మంగళికుంట తండా లో ఘటన
- 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- ఎక్సైజ్ సిఐ : నంద్యాల శ్రీనివాస్ రెడ్డి



హుజూర్ నగర్ టౌన్ నవంబర్ 18 (జనంసాక్షి): సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల పరిధిలోని మంగళికుంట తండాలో ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమ నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 400 లీటర్ల బెల్లం పానకం (వాష్) ను ధ్వంసం చేశారు. నాటుసారా తయారీకి ఉపయోగిస్తున్న డిస్టిలేషన్ పరికరాలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయడంతో పాటు, ఇద్దరు వ్యక్తులపై బైండోవర్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో అక్రమ నాటు సారా తయారీ విక్రయాలపై, ఎక్సైజ్ శాఖ నిరంతరం నిఘా కొన సాగిస్తూ, కఠిన చర్యలు చేపడుతుందన్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ కొల్లు విద్యాసాగర్, కానిస్టేబుళ్లు గురువయ్య, సుధాకర్, గోపిరెడ్డి, చిన్ని డ్రైవర్ నరేష్ పాల్గొన్నారు.

మండల టాపర్ దివ్యకు రూ.10 వేల రూపాయలు ప్రోత్సాహకం



మేళ్లచెరువు జనంసాక్షి మేళ్లచెరువు మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు 2026 సంవత్సరమునకు గాను పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన మేళ్లచెరువుమండల కేంద్రానికి చెందిన ఆనందం దివ్య సన్నాఫ్ వీరబాబును శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ అభినందించి ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా విద్యార్థిని దివ్యకు రూ.10 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సంస్థ శాఖ నిర్వాహకుడు వీరాంజనేయులు, విక్రయ నిర్వాహకుడు చిరంజీవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం పాల్గొని దివ్యను అభినందించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దివ్య భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.



సిబ్బంది కుటుంబాలకు బాసటగా

పోలీస్ భద్రత స్కీమ్

- పోలీస్ కుటుంబాల సంక్షేమానికి భరోసా
- జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట (జనంసాక్షి): సూర్యాపేట జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సైదులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతి చెందిన సైదులు కుటుంబానికి పోలీసు భద్రత ఎక్స్ గ్రేషియా స్కీమ్ చెక్ ను జిల్లా ఎస్పీ కె.నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం సైదులు కుటుంబ సభ్యులకు అందజేశారు. పోలీస్ శాఖలో పని చేస్తూ ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుందని అన్నారు.కానిస్టేబుల్ సైదులు కుటుంబ సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులుగా చంద్ర నరసింహారావు ఎంపిక



కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 18, (జనంసాక్షి): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్- 142) అనుబం ధ ఇంటర్నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన సీనియర్ జర్నలిస్టు చంద్ర నరసింహారావుకు రెండోసారి స్థా నం దక్కింది. తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాలలో మొత్తం 80 మంది సభ్యులను ఐజేయు ఎంపిక చేయగా భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచకు చెందిన చంద్ర నరసింహారావును ఎంపిక చేస్తూ తీర్మా నించారు. ఆయనతోపాటు ఇల్లందుకు చెందిన గుర్రం రాజేష్ కు స్థానం దక్కింది. టి యు డబ్ల్యూ జే ఆవిర్భావం నుంచి ఎంతో చురుకుగా పనిచేస్తున్న నరసింహా రావుకు పదవి లభించడం పట్ల పలు వురు శుభాకాంక్షలు తెలిపారు. తనకు పదవి లభించడానికి ముఖ్య కారకులైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు , మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ,రాష్ట్ర కార్యదర్శి అస్కాని మారుతి సాగర్, జాతీయ నాయకులు ఏ భాస్కర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యు లు ఆకుతోట ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ లకు నరసింహ రావు కృతజ్ఞతలు తెలిపారు.

హుజూర్‌నగర్ లో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం



హుజూర్ నగర్ నవంబర్ 18 (జనంసాక్షి): సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహా (ఐపీఎస్) ఆదేశాల మేరకు పట్టణంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల నిర్మూలన, సెల్‌ఫోన్ వినియోగం తదితర సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ సిఐ చరమందరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం లో ప్రజాప్రతినిధులు, సిబ్బందికి సైబర్ మోసాల నివారణ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ వినియోగం వల్ల కలిగే చెడు ప్రభావాలు, మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై ఆటపాటలు, కళారూపాల ద్వారా చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా సిఐ చరమందరాజు మాట్లాడుతూ, పోలీస్ కళాబృందం ఆటపాటల ద్వారా ప్రజలకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. యువత తమ అమూల్యమైన జీవితాన్ని మాదక ద్రవ్యాలకు బానిసై నాశనం చేసుకోవద్దని, యువశక్తి దేశ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ జీవితాలను సామాజిక బాధ్యతగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో జాగ్రత్తలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. విద్యార్థులు, ప్రజలు తెలుసుకున్న భద్రతా అంశాలను తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల వారితో పంచుకొని సమాజంలో అవగాహన పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ ఎస్ఐ హనుమాన్ నాయక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, పోలీసు సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ నాగ రమేష్, హోంగార్డులు గురవయ్య, రవీందర్, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి యల్లన్న, సభ్యులు గోపయ్య, ఈశ్వరాచారి, సత్యం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల నిర్మూలనే మా లక్ష్యం
- ఆటపాటల ద్వారా సామాజిక అంశాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన
- పట్టణ సిఐ : గజ్జె. చరమంద రాజు

గాజినగర్ కంకర మిల్లుపై గ్రామసభ

కాలుష్యం, వ్యవసాయ భూములకు నష్టం.. ప్రజారోగ్యంపై గ్రామస్తుల ఆందోళన



దేవరకొండ,నవంబర్ 18 (జనంసాక్షి):
మండల పరిధిలోని గాజినగర్ గ్రామ శివారులో సర్వే నంబర్ 142లో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో నిర్వహిస్తున్న కంకర మిల్లుపై గ్రామసభ నిర్వహించారు. గ్రామానికి చెందిన రాదో దేవరకొండ అధ్యక్షతన, తహసీల్దార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కంకర మిల్లు వల్ల ఎదురవుతున్న సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మిల్లు నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి కారణంగా పంటల దిగుబడి తగ్గుతోందని, వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, భారీ వాహనాల రాకపోకలతో దుమ్ము, శబ్ద కాలుష్యంతో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని గ్రామస్తులు తెలిపారు. కాలుష్యం వల్ల శ్వాసకోశ సంబంధిత ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా కంకర మిల్లుకు సమీపంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ద్వారా దేవరకొండ, కొండమల్లెపల్లి, నేరేడుగొమ్ము, చందంపేట మండలాలకు తాగునీరు సరఫరా అవుతోందని, మిల్లు కాలుష్యంతో తాగునీటికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ గ్రామసభలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు , మైనింగ్, మిషన్ భగీరథ శాఖల అధికారులు, ఎంపీడీవో, తాసిల్దార్ నరేందర్, ఆర్ ఐ శ్రీనివాస్,రెవెన్యూ అధికారులు, స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు. కంకర మిల్లుకు సంబంధించిన అనుమతులు, పర్యావరణ నిబంధనలు, బ్లాస్టింగ్ విధానాలు, ప్రజారోగ్యం, వ్యవసాయ భూములు, తాగునీటి భద్రతపై సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

జలగం నగర్‌లో లబ్ధిదారురాలి ఇంటి నిర్మాణానికి భూమిపూజ



ఖమ్మం రూరల్,నవంబర్ 18 (జనంసాక్షి):
నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మరో కుటుంబానికి సొంతింటి నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఏదులాపురం మున్సిపాలిటీ నాలుగో వార్డు జలగం నగర్‌కు చెందిన లబ్ధిదారురాలు వేదుముల సామంజ నూతన ఇంటి నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో సొంతింటి కల నెరవేరబోతోందని ఆనందం వ్యక్తం చేస్తూ, ఇందుకు సహకరించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ఆయన క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పేద కుటుంబానికి అండగా నిలిచి ఇల్లు మంజూరయ్యేలా సహకరించడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ బోయిన కుమారి సంగయ్య, మునగాల నాగయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు బోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.



విద్యా ప్రమాణాలపై డీఈఓ క్షేత్రస్థాయి సమీక్ష

ఖమ్మం రూరల్, నవంబర్ 18(జనంసాక్షి):
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు చేపడుతున్న కార్యక్రమాల అమలును జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఎదులాపురం ఎంపీపీఎస్, జెడ్పీహెచ్ఎస్, నాయుడుపేట ఎంపీపీఎస్ పాఠశాలలను ఆమె జిల్లా ఎఫ్ఎల్ఎన్ సెల్ సభ్యులు ఏ.శ్రావణ్ కుమార్, బి.సేవ్యాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ఏఎక్స్ఎల్ ల్యాబ్ నిర్వహణ, విద్యార్థులకు దాని ద్వారా అందుతున్న అభ్యసన అవకాశాలు, వినియోగ తీరును సమీక్షించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఆయా విద్యా కార్యకలాపాల అమలు తీరును క్షుణ్ణంగా విశ్లేషించారు.విద్యార్థుల అభ్యసన స్థాయిలు, పాఠశాలల్లో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాల పురోగతిపై ఉపాధ్యాయుల నుంచి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మూడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు విభాగాల్లో జిల్లా స్థాయి ప్రథమ బహుమతులు

- రాష్ట్రస్థాయి పోటీలకు ప్రణతి ఎంపిక
- పట్టుదలతో పరుగెత్తి.. విజయాల

బాటలో గ్రామీణ విద్యార్థిని

బూర్గంపహాడ్ నవంబర్ 18 (జనంసాక్షి)
క్రీడలపై ఆసక్తి, కఠోర సాధన, పట్టుదలతో గ్రామీణ ప్రాంత విద్యార్థిని బూరం ప్రణతి అథ్లెటిక్స్‌లో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో నాలుగు పరుగు పందెం విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై తన ప్రతిభను చాటుకుంది. భద్రాచలంలోని ఎంజేపీ బీసీ సంక్షేమ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ప్రణతి ఈ నెల 14న నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంది. 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్ల పరుగు పందెం విభాగాల్లో పోటీపడి నాలుగింటిలోనూ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బూరం వీరాస్వామి మనవరాలైన ప్రణతి, రాము?రేణుక దంపతుల కుమార్తె. మారుమూల గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి జిల్లా స్థాయిలో నాలుగు విభాగాల్లో విజయం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రణతి సాధించిన విజయాన్ని పురస్కరించుకుని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రతినిధులు ఆమెను అభినందించారు. రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే పట్టుదలతో రాణించి జాతీయస్థాయి క్రీడాకారిణిగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, లక్ష్మీపురం గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అభిలషించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని ప్రణతి విజయం మరోసారి నిరూపించింది. సరైన ప్రోత్సాహం, నిరంతర సాధన తోడైతే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె విజయగాథ చాటిచెబుతోంది.





భక్తి మార్గంతోనే సన్మార్గం



సూర్యాపేట(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీరామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో కార్తీక మాసంలో ప్రతి బుధవారం వివిధ మాలధారణ స్వాములకు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ మాట్లాడుతూ భక్తి మార్గంతోనే సన్మార్గం లభిస్తుందని అన్నారు.భక్తితో తమ ఇష్ట దైవాన్ని ప్రార్థిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు.అనంతరం దేవాలయ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య మాట్లాడుతూ దేవాలయంలో అన్ని వేడుకలను భక్తుల సహకారంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీక్షాపరులకు భక్తిశ్రద్ధలతో భోజనం పెట్టడం ద్వారా పాపాలు తొలగి శుభం, శ్రేయస్సు కలుగుతాయని అన్నారు.దేవాలయంలో ప్రతి బుధవారం వివిధ మాలధారణ స్వాములకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య,ధర్మకర్తలు అనంతుల సూర్య నారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్, డాక్టర్ అనంతుల అనూష, అనంతుల సందీప్,రాజయ్య, వాసుదేవరావు, వెంకన్న, ప్రభాకర్, కృష్ణ, ఉపేందర్ రావు, సత్యంబాబు, తోట శ్యామ్ ప్రసాద్, శంకర్, అర్చకులు దుర్గాప్రసాద్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.





పాల్వంచ చిన్నారి ప్రతిభ జాతీయ స్థాయి బాలోత్సవ్‌లో మెరిసిన ఉప్పుశెట్టి కైరా రాకేష్

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 18, (జనంసాక్షి):
చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభతో పాల్వంచ పట్టణానికి చెందిన చిన్నారి జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ఇటీవల మధిరలో అత్యంత వైభవంగా నిర్వహించిన 28వ జాతీయ స్థాయి బాలోత్సవ్ – 2026 వేడుకలలో పాల్వంచ పట్టణానికి చెందిన ఉప్పుశెట్టి కైరా రాకేష్ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పురస్కారాన్ని దక్కించుకున్నారు.స్థానిక శ్రీవిద్య పాఠశాలలో ఎల్.కె.జి (ఒఐఉ) అభ్యసిస్తున్న కైరా రాకేష్, ఈ పోటీలలో భాగంగా విచిత్ర వేషధారణ (ఫ్యాన్సీ డ్రెస్) విభాగంలో కాళికా మాత గెటప్‌లో పాల్గొని అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ఎందరో ప్రతిభావంతులైన చిన్నారుల మధ్య జరిగిన ఈ పోటీలో, కైరా తన అభినయం, హావభావాలు, వాక్చాతుర్యంతో న్యాయనిర్ణేతలను, ప్రేక్షకు లను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ ప్రతిభ ద్వారా ఆమె ద్వితీయ బహుమతి (రెండవ స్థానం) కైవసం చేసుకుని, జాతీయ వేదికపై పాల్వంచ పట్టణానికీ, శ్రీవిద్య పాఠశాలకీ సముచితమైన గుర్తింపు తెచ్చారు.

ఘన సత్కారం:
జాతీయ స్థాయిలో విజయం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచిన కైరా రాకేష్‌ను పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. శ్రీవిద్య విద్యాసంస్థల డైరెక్టర్ ప్రణవ్ మరియు ప్రిన్సిపల్ డాక్టర్ స్వప్న స్వయంగా చిన్నారికి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యతో పాటు కళలు, సాంస్కృతిక రంగాలలోనూ చిన్న వయసులోనే రాణించడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. భవిష్యత్తులో కైరా రాకేష్ మరిన్ని జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

గ్రామల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 18 (జనంసాక్షి)

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో విలీనమైన విలీన గ్రామపంచాయతీలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు బుధవారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఖమ్మం నగర ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ విలీన పంచాయితీలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రోడ్లు డ్రైనేజీ మంచినీరు వీధిదీపాలు చెత్త సేకరణ ఇంటి నెంబర్ల కేటాయింపు తదితర విషయాలలో కార్పొరేషన్ పనితనం మెరుగ్గా లేదని ఆయన ఆరోపించారు.ఖమ్మం నగరంలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాలు పార్కులు కూడా సరైన పర్యవేక్షణ లేదని ఆయన సందర్భంగా విమర్శించారు కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కూడా నత్తనడకన నడుస్తున్నాయని



ఆయన అన్నారు గత ప్రభుత్వంలో జీవో నెంబర్ 58 ప్రకారం అనేక వేలాదిమంది పేదలకు ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకున్న పేదలకు రెగ్యులరైజేషన్ చేశారని వాటికి ఇంటి నెంబర్లు ఇవ్వటానికి కార్పొరేషన్ అధికారులు తాశ్చర్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. తక్షణమే మున్సిపల్ అధికారులు నగర పారిశుద్ధత తదితర సమస్యల పరిష్కారానీ చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమ చేస్తామని హెచ్చరించారు ప్రజా సమస్యలపై డిసెంబర్ 29న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు విద్యార్థులు యువకులు హాజరు కావాలని సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన కార్యదర్శి ఝాన్సీ నగర్ కార్యదర్శి శోభ నాయకులు సిహెచ్ శ్రీనివాస్ కే శ్రీనివాస్ ధరణి కృష్ణ యోగానందం లెనిన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం



భద్రాచలం నవంబరు 18 (జనంసాక్షి)

భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి నిత్యకల్యాణ వేడుక బుధవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. మిథిలా స్టేడియం ఆవరణలోని శ్రీరామ సేవా మండపంలో స్వామివారిని సర్వాంగసుందరంగా అలంకరించి కల్యాణ వేదికపై కొలువుదీర్చారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలను స్వామివారికి నివేదించారు. వైదిక బృందం విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాల కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించింది. చివరగా వేద ఆశీర్వచనం అందజేశారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి మూలమూర్తుల దర్శనంతో పాటు అన్నప్రసాద వితరణ సౌకర్యం కల్పించారు. స్వామివారి కల్యాణ వేడుకలో భక్తులు భక్తిపారవశ్యంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

సింగిరెడ్డిపల్లి ఇసుక వ్యవహారంలో

అంతుచిక్కని లెక్కలెన్నో..!



- అనుమతుల నుంచి ఇసుక తరలింపు వరకు అనేక అనుమానాలు..!
- 1.87 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకకు ప్రతిపాదన...!
- పూడికతీత ఒకచోట.. నిల్వలు మరోచోట..!
- పీసా నిబంధనలు... గిరిజనులకు దక్కుతున్న ప్రయోజనాలెంత...?
- సమగ్ర విచారణతోనే అసలు లెక్కలు బయటకు...!
- కనిపించని అధికారుల పర్యవేక్షణ...?

పినపాక, నవంబర్ 18 (జనంసాక్షి):

గోదావరి ఇసుక పూడికతీత వ్యవహారం పలు ప్రశ్నలకు తావిస్తోంది. సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సీతమ్మసాగర్ మల్టీపర్పస్ ప్రాజెక్టు ముంపు ప్రాంతంలో భారీ మొత్తంలో ఇసుక పూడికతీతకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. మరోవైపు భూపతిరావుపేట ప్రాంతంలో ఇసుక నిల్వలు ఉన్నాయన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. సింగిరెడ్డిపల్లి పేరుతో అనుమతులు.. భూపతిరావుపేటలో ఇసుక నిల్వలు.. జానంపేట మార్గంలో రవాణాపై అనుమానాలు వెరసి ఈ వ్యవహారంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అసలు అనుమతులు ఎక్కడికి ఇచ్చారు? పూడికతీత ఎక్కడ జరుగుతోంది? ఇసుక ఎక్కడ నిల్వ చేస్తున్నారు? గిరిజన సొసైటీకి దక్కాల్సిన ప్రయోజనాలు ఎంతవరకు అందుతున్నాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

1.87 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకకు ప్రతిపాదన..!

తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఎండీసీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాజెక్ట్ అధికారి జి. శంకర్ ఈ ఏడాది మే 26న సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి పంపిన లేఖలో కీలక వివరాలు ఉన్నాయి. సీతమ్మసాగర్ మల్టీపర్పస్ ప్రాజెక్టు గోదావరి నది ముంపు ప్రాంతంలో 93,750 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1,87,500 క్యూబిక్ మీటర్ల ఇసుక పూడికతీతకు సంబంధించిన ప్రతిపాదనను అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ (డీఎల్ఎస్సీ) గత ఉత్తర్వులను



కూడా ప్రస్తావించారు.ఇంత భారీ మొత్తంలో ఇసుక పూడికతీతకు సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం కీలకంగా మారింది. టీజీఎండీసీకి అనుకూలంగా తీర్మానం చేసి పంపించాలని ప్రాజెక్ట్ అధికారి గ్రామ పంచాయతీ కార్యదర్శిని కోరినట్లు లేఖలో పేర్కొన్నారు. అయితే ఆ తీర్మానం జరిగిందా? జరిగితే ఏకగ్రీవంగా ఆమోదించారా? గ్రామసభ అభిప్రాయం తీసుకున్నారా? అన్న విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.

గిరిజన సొసైటీ పేరు.. క్యూబిక్ మీటర్‌కు రూ.146 ప్రస్తావన...!

ఈ ఇసుక పూడికతీత ప్రతిపాదనలో శ్రీ సమ్మక్క సారక్క మహిళా గిరిజన ఇసుక క్వారీ కార్మికుల సహకార సంఘం పేరును అధికారులు ప్రస్తావించారు. మద్దులగూడెం కేంద్రంగా నమోదైన ఈ సొసైటీకి సంబంధించిన వివరాలను జిల్లా సహకార అధికారి సమర్పించినట్లు లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా ఒక్కో క్యూబిక్ మీటర్‌కు రూ.146 చొప్పున లాభాల పంపిణీ అంశాన్ని కూడా ప్రస్తావించారు. గిరిజనుల మధ్య లాభాలను సమానంగా పంపిణీ చేయాలని సూచించారు.అయితే ఈ రూ.146 ఏ ప్రాతిపదికన నిర్ణయించారు? ప్రతిపాదిత 1,87,500 క్యూబిక్ మీటర్ల మొత్తం ఇసుకకు ఈ మొత్తం వర్తిస్తుందా? అలా అయితే సొసైటీకి దక్కే మొత్తం ఎంత? అందులో సభ్యులకు ఎంత మేరకు పంపిణీ చేయనున్నారు? ఇప్పటివరకు ఏమైనా చెల్లింపులు జరిగాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. లాభాల పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

పూడికతీత ఒకచోట.. నిల్వలు మరోచోట..!

సింగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో ఇసుక పూడికతీతకు సంబంధించిన అధికారిక ప్రతిపాదనలు ఉండగా.. భూపతిరావుపేట ప్రాంతంలో భారీగా ఇసుక నిల్వలు ఉన్నాయన్న ఆరోపణలు మరో కోణాన్ని తెరపైకి తెస్తున్నాయి. ఇసుక రవాణాకు సంబంధించి జానంపేట మార్గం కూడా చర్చకు వస్తోంది.సింగిరెడ్డిపల్లి పూడికతీత కు సంబంధించిన ఇసుకే భూపతిరావుపేటలో నిల్వ చేస్తున్నారా? అక్కడ ఏర్పాటు చేసిన నిల్వ కేంద్రానికి అధికారిక అనుమతులు ఉన్నాయా? నిల్వ చేసిన ఇసుకకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు నిర్వహిస్తున్నారా? ఏ వాహనాల ద్వారా ఎంత పరిమాణంలో ఇసుక తరలించారు? వాటికి రవాణా పర్మిట్లు, ట్రాన్సిట్ పాసులు ఉన్నాయా? అన్న అంశాలు పరిశీలించాల్సి ఉంది. అనుమతిం చిన పూడికతీత ప్రాంతానికి, ఇసుక నిల్వ కేంద్రానికి మధ్య ఉన్న సంబంధాన్ని అధికారిక రికార్డులతో నిర్ధారించాలి. అనుమతించిన పరిమాణానికి మించి ఇసుక తరలించారా? అనుమతి లేని ప్రాంతాల్లో నిల్వలు ఏర్పాటు చేశారా? అన్నది క్షేత్రస్థాయి తనిఖీలతోనే తేలాల్సి ఉంది.

పీసా నిబంధనలు... గిరిజనులకు దక్కుతున్న ప్రయోజనాలెంత...?

టీజీఎండీసీ లేఖలో పీసా రూల్స్, 2011లోని రూల్ 7ను ప్రస్తావించారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో చిన్న తరహా ఖనిజాల వినియోగానికి సంబంధించి స్థానిక గిరిజనులు, పూర్తిగా స్థానిక ఎస్టీ సభ్యులతో ఏర్పడిన సొసైటీలకు ఉన్న అవకాశాలను అందులో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. గ్రామపంచాయతీ నిర్ణయానికి ఉన్న ప్రాధాన్యత ను కూడా లేఖలో పేర్కొన్నారు.అయితే గిరిజనుల అభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా చేపట్టే ఈ తరహా కార్యక్రమాల్లో అసలు లబ్ధిదారులకు ఎంత మేరకు ప్రయోజనం చేకూరుతోందన్నదే కీలకం. సొసైటీ సభ్యులే పూడికతీత, ఇసుక రవాణా, విక్రయ వ్యవహారాల్లో భాగ స్వాములుగా ఉన్నారా? లేక వారి పేర్లు మాత్రమే వినియోగించి ఇతరులు వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటిపై సొసైటీ సభ్యుల వివరాలు, ఒప్పందాలు, ఆదాయ వ్యయాల లెక్కలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది.

పంచాయతీ తీర్మానం నుంచి తుది అనుమతుల వరకు.. ఏమైంది?

మే 26న పంపిన లేఖలో గ్రామపంచాయతీ తీర్మానం కోరినట్లు స్పష్టంగా ఉంది. మరి ఆ తీర్మానం ఎప్పుడు చేశారు? అందులో ఎలాంటి షరతులు విధించారు? అనంతరం టీజీఎండీసీకి తుది అనుమతులు జారీ అయ్యాయా? సొసైటీకి అధికారికంగా బాధ్యతలు అప్పగించారా? పూడికతీత ప్రారంభానికి అవసరమైన ఇతర శాఖల అనుమతులు పొందారా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.అదేవిధంగా పూడికతీతకు సంబంధించిన మైనింగ్, పర్యావరణ, రవాణా అనుమతులు, స్టాక్ యార్డుల అనుమతులు, ఇసుక పరిమాణాన్ని కొలిచే రికార్డులను కూడా పరిశీలించాల్సి ఉంది. ప్రతిపాదన దశలో ఉన్న అంశాలకు, అమల్లో ఉన్న అనుమతులకు మధ్య తేడాను అధికారులు ప్రజలకు వివరించాలి.

అధికారుల పర్యవేక్షణ ఏది...?

భారీ మొత్తంలో ఇసుక పూడికతీతకు ప్రతిపాదనలు ఉన్నప్పుడు సంబంధిత శాఖల పర్యవేక్షణ తప్పనిసరి. మైనింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్, జిల్లా సహకార శాఖ లతో పాటు టీజీఎండీసీ అధికారులు సమన్వయంతో వ్యవహారాన్ని పర్యవేక్షించాల్సి ఉంది.అనుమతించిన ప్రాంతంలోనే పూడికతీత జరుగుతోందా? ఎక్కడ నిల్వ చేశారు? సొసైటీకి ఎంత ఆదాయం వచ్చింది? గిరిజన సభ్యులకు ఎంత మొత్తం పంపిణీ చేశారు? అనే వివరాలను సంబంధిత అధికారులు పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

సమగ్ర విచారణతోనే అసలు లెక్కలు బయటకు...!

సింగిరెడ్డిపల్లి పూడికతీత ప్రతిపాదన, భూపతిరావుపేటలో ఇసుక నిల్వలపై వస్తున్న ఆరోపణలు, జానంపేట మార్గంలో రవాణాపై వ్యక్తమవుతున్న అనుమానాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గ్రామపంచాయతీ తీర్మానాలు, తుది అనుమతులు, సొసైటీ ఒప్పందాలు, రవాణా పర్మిట్లు, స్టాక్ రిజిస్టర్లు, పూడికతీత పరిమాణాలు, లాభాల పంపిణీ వివరాలపై సమగ్ర విచారణ చేపట్టాలి.గిరిజనుల ఉపాధి, అభివృద్ధి పేరుతో చేపడుతున్న ఈ ఇసుక పూడికతీత వ్యవహారంలో నిజమైన లబ్ధిదారులు గిరిజనులేనా? లేక వారి పేర్లు తెరపై ఉండగా వ్యాపార ప్రయోజనాలు మరెవరికైనా చేరుతున్నాయా? అన్న ప్రశ్నలకు అధికారిక రికార్డులే సమాధానం చెప్పాలి. పారదర్శక విచారణతోనే ఈ వ్యవహారంలోని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

22న బంజారా వన సమారాధన

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 18 (జనంసాక్షి)

ఈ నెల 22న ఆదివారం బంజారాల వన సమారాధన రఘునాథపాలెంలోని నాగమ్మ గుడి ఎదురుగా ఉన్న ఆర్జీబీ మామిడి తోటలో జరగనున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి బంజారా కుటుంబాల సభ్యులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, కార్మికులు, కర్షకులు, కళాకారులు, వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు కుటుంబ సమేతంగా తరలివచ్చి మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కన్వీనర్ కోరిక లచ్చి రామ్ నాయక్ ఆహ్వానించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. బంజారా జాతి ఐక్యత, అభివృద్ధి, సంక్షేమంతో పాటు విశిష్టమైన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయాలనే గొప్ప సంకల్పంతో ఈ వన సమారాధనకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. నేటి బిజీ జీవితాల్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు కలిసి మనసారా మాట్లాడుకునే అవకాశాలు తగ్గుతున్న నేపథ్యంలో.. జాతి మొత్తాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి అనుబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ వేడుక ప్రధాన ఉద్దేశమని వివరించారు. నీతి, నిజాయితీ, కష్టపడి జీవించే తత్వానికి ప్రతీకగా నిలిచే బంజారా జాతి గొప్పతనాన్ని చాటేలా సంప్రదాయ కళలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. బంజారా నృత్యాలు, నెమలి నాట్యం, బిందెలతో చేసే సంప్రదాయ నృత్యాలు, కళాకారుల డప్పు వాయిద్యాలు, ఆటపాటలు, ఆనందోత్సాహాల నడుమ రోజంతా ఉత్సవ వాతావరణం నెలకొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు.పిల్లలు తమ జాతి మూలాలను, పెద్దలు తమ సంస్కృతి వైభవాన్ని మరోసారి



గుర్తుచేసుకునేలా.. యువత సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకునేలా ఈ మహోత్సవం నిలవనుంది. కుటుంబాల మధ్య ఆప్యాయతలు పెంపొందిస్తూ, ఆత్మీయ పలకరింపులు, అనుబంధాల కలయికతో ప్రతి ఒక్కరికీ మధుర జ్ఞాపకాలను అందించాలనే లక్ష్యంతో కమిటీ సభ్యులు రాత్రింబవళ్లు శ్రమిస్తూ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ వేడుకను ఒక సంఘానికి లేదా ఒక వర్గానికి పరిమితం చేయకుండా యావత్ బంజారా జాతి కుటుంబ సమ్మేళనంగా నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ తమ సొంత ఇంటి పండుగగా భావించి తరలిరావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. బంజారా జాతి ఐక్యతను చాటుతూ, రాబోయే తరాలకు సంస్కృతి సంప్రదాయాల వారసత్వాన్ని అందించే ఈ మహోత్సవాన్ని అందరి భాగస్వామ్యంతో చిరస్మరణీయంగా నిలపాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో కో-కన్వీనర్లు భూక్యా మంగ్య నాయక్, మాలోత్ రామారావు నాయక్, కోశాధికారులు డాక్టర్ మంగీలాల్ జాదవ్, గంగావత్ రమేష్ నాయక్, కార్యదర్శులు భూక్యా శోభన్ నాయక్, భూక్యా చంద్రు నాయక్, వి. తిరుపతి నాయక్, గౌరవ సలహాదారులు మూడ్ బాల్ సింగ్ నాయక్, ధరంసోత్ చక్రవర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనంతనగర్‌లో మెగా ఉచిత వైద్య శిబిరం 300 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకం అందజేసిన రమాజ్యోతి



గురుకుల విద్యార్థులకు 'బిలీఫ్' ఆరోగ్య భరోసా

నేలకొండపల్లి, (జనంసాక్షి) :

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఖమ్మంకు చెందిన బిలీఫ్ హాస్పిటల్స్, లీఫ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నేలకొండపల్లి మండలం అనంతనగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని వైద్య నిపుణులతో పరీక్షలు చేయించుకున్నారు. బిలీఫ్ హాస్పిటల్స్ చైర్మన్, బిలీఫ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రమాజ్యోతి, వైద్యులు డాక్టర్ సత్య ప్రసన్న, డాక్టర్ సుజాత బృందం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, తగిన సలహాలు సూచనలతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.

రమాజ్యోతి చేయూత.. ప్రతిభకు ప్రోత్సాహం

ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రమాజ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం చదువులో ప్రతిభ



కనబరిచిన నలుగురు విద్యార్థులకు ఆమె ఆర్థిక సహాయంగా నగదు విరాళాన్ని అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అం దించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలనే సదుద్దేశం తో ఈ చేయూతనిచ్చినట్లు రమాజ్యోతి తెలిపారు. వైద్య సేవలతో పాటు విద్యాభివృద్ధికి కృషి చేయడం తమ సంస్థల సామాజిక బాధ్యత అని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, సిబ్బంది దుర్గ, దివ్య, నాగలక్ష్మి తదితరులు పూర్తి సహకారం అందించారు. బిలీఫ్ హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది అంకితభావంతో సేవలందించారు.

పేద కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా భరోసా

❍ నవంబర్ 20 నుంచి దమ్మపేట మండలంలో ఇందిరమ్మ బీమా నమోదు ప్రక్రియ
❍ ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక శిబిరాలు: ఎంపీడీఓ వెల్లడి

దమ్మపేట నవంబర్ 18 (జనంసాక్షి):

రాష్ట్రంలోని పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని' ప్రవేశపెట్టిందని దమ్మపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే,ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఆదుకోవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.



పథకం ముఖ్యాంశాలు ఇవే:

రూ. 5 లక్షల బీమా:

ప్రతి అర్హ కుటుంబానికి రూ. 5,00,000 జీవిత బీమా సౌకర్యం కల్పిస్తారు. బీమా పొందిన వ్యక్తి మరణిస్తే నామినీకి ఈ పరిహారాన్ని అందజేస్తారు.

వయోపరిమితి:

కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల సంపాదించే సభ్యులలో ఒకరిని బీమా కోసం ఎంపిక చేసుకోవాలి.

ఒకరికి మాత్రమే అవకాశం:

ఒక కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నప్పటికీ, కేవలం ఒక్కరికి మాత్రమే బీమా నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది.

ప్రభుత్వమే ప్రీమియం చెల్లింపు:

లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, ఈ పథకానికి సంబంధించిన బీమా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది.

రేషన్ కార్డు లేకున్నా ఛాన్స్:

రేషన్ కార్డు వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించి నమోదు చేస్తారు. రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాల కోసం కూడా ప్రత్యేక దరఖాస్తు విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.

నమోదు తేదీలు మరియు విధానం:

దమ్మపేట మండల పరిధిలో ఈ నెల (నవంబర్) 20వ తేదీ నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ,నమోదు ప్రక్రియ కొనసాగుతుంది.ఇందుకోసం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ప్రత్యేక నమోదు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

అధికారులకు ఆదేశాలు, ప్రజలకు విజ్ఞప్తి:

గ్రామ పంచాయతీ కార్యదర్శులు,క్షేత్రస్థాయి అధికారులు ప్రజలకు ఈ పథకంపై విస్తృత అవగాహన కల్పించాలని ఎంపీడీఓ ఆదేశించారు. అర్హులైన ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకుండా నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,తమ కుటుంబంలోని సంపాదించే వ్యక్తి పేరును వెంటనే నమోదు చేయించుకోవాలని కోరారు.

బోధనా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

సీఎస్ఎఫ్ సభ్యుడు అల్లూరి రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్ రావు

టేకులపల్లి, నవంబర్ 18 (జనంసాక్షి): ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ (సీఎస్ఎఫ్) సభ్యుడు అల్లూరి రెడ్డి సూచించారు. బుధవారం ఆయన టేకులపల్లి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు మోహన్ రావుతో కలిసితడికలపూడి యూపీఎస్, టేకులపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత రెండు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. టేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతికి తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయుడు నరేష్ బోధనా తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యులు తప్పనిసరిగా టీచర్ హ్యాండ్ బుక్‌ను అనుసరిస్తూ, బోధనో పకరణాలను (టీఎల్ఎం) విని యోగిస్తూ పాఠాలు బోధించాల న్నారు. పాఠ్యపుస్తకాలు, వర్క్‌షీట్ల అనుసంధానం (అలైన్‌మెంట్) సక్రమంగా జరగడం లేదని అసంతృ ప్తి వ్యక్తం చేసిన ఆయన, పెండింగ్‌లో ఉన్న వర్క్‌షీట్లన్నింటినీ తక్షణమే పూర్తి





చేయించాలని ఆదేశించారు. తరగతి గదిలో పదాలను గుర్తించడం లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిం చాలని, బోధించే సమయంలో విద్యార్థులందరినీ భాగస్వాములను చేస్తూ తదుపరి సందర్శన నాటికి అన్ని లోపాలను సరిదిద్దుకోవాలని స్పష్టం చేశారు.ఆ తరువాత ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో అల్లూరి రెడ్డి కీలక దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని అంచనా వేసేందుకు నిర్వహించే ఎఫ్ఎల్ఎన్ (ఈఒబి) మిడ్-లైన్ పరీక్షను విద్యార్థులం దరికీ తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలో గ్రంథాలయ పీరియడ్‌ను క్రమం తప్ప కుండా నిర్వహిస్తూ, అందుకు సంబంధించిన రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. అలాగే, ఉపాధ్యాయుల సహాయం అవసరమైన విద్యార్థుల కు (టీచర్ సపోర్టెడ్ స్టూడెంట్స్) కచ్చితంగా రెమిడి యల్ తరగతులు నిర్వహించి వారిని ముందుకు తీసుకురావాలని, ఏఐ ఆధారిత 'ఆక్సెల్' (ఎంఒ) సాఫ్ట్‌వేర్ కోసం అర్హులైన విద్యార్థులను గుర్తించి ఆన్‌బోర్డ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనంసాక్షి

శ్మశాన వాటికకు ఎన్.ఎస్.పి స్థలం కేటాయించాలి

నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్యకు బిఆర్ఎస్ నాయకుడు భూక్యా అశోక్ వినతి

ఖమ్మం అర్బన్, నవంబర్ 18, (జనంసాక్షి) : నగరంలోని 8వ డివిజన్ పరిధిలో గల గోపాలపురం, ఎల్.బి. నగర్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు బుధవారం వినతిపత్రం సమర్పించినట్లు డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు భూక్యా అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోపాలపురం, ఎల్.బి. నగర్ ప్రాంతాల్లో హిందూ శ్మశాన వాటిక లేకపోవడంతో స్థానిక ప్రజలు అంత్యక్రియల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఈ ప్రధాన అవసరాన్ని గుర్తించి, శ్మశాన వాటిక ఏర్పాటుకు అనువైన 1.20 ఎకరాల ప్రభుత్వ ఎన్.ఎస్.పి స్థలాన్ని కేటాయించాలని కమిషనర్‌ను కోరినట్లు చెప్పారు. గతంలో కూడా ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, సంబంధిత అధికారులు తక్షణమే ఆ స్థలాన్ని పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. 8వ డివిజన్‌లో పారిశుద్ధ్యం, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం అధికారుల బాధ్యత అని, డివిజన్‌లోని సమస్యలన్నీ పరిష్కారమయ్యే వరకు నిరంతరం పోరాడుతానని భూక్యా అశోక్ స్పష్టం చేశారు.



వీల్‌చైర్లు పంపిణీ చేసిన డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్

పెనుబల్లి నవంబర్ 18 (జనంసాక్షి)

పెనుబల్లి మండలం వి ఎం బంజర్ ఉన్నత పాఠశాలలో బుధవారండిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.40,000 విలువైన నాలుగు వీల్ చైర్ లను నలుగురు దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, దివ్యాంగులు స్వయంగా తమ పనులు చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. సమాజంలోని అవసర మైన వారికి అండగా నిలవడమే తమ సేవా కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాణా ప్రతాప్, ఫౌండేషన్ సభ్యురాలు శ్రీమతి చలసాని ఝాన్సీ రాణి, గాదె నరసింహారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,వంగా రామారావు,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





భూ రీసర్వేలో రైతులు అందుబాటులో ఉండాలి

తాసిల్దార్ సునీత ఎలిజిబెత్

ఎర్రుపాలెం నవంబర్ 18 (జనంసాక్షి):

భూరీసర్వే లో రైతులు అందుబాటులో ఉండాలని తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ పేర్కొన్నారు. ఎర్రుపాలెం రైతు వేదిక నందు సర్పంచ్ నంద్రు అశ్వని అధ్యక్షతన తహసీల్దార్ సమక్షంలో కేశిరెడ్డిపల్లి రెవిన్యూ లో భూములు రీ సర్వే పై రైతులందరికి అవగాహన గ్రామసభ ఏర్పాటు చేశారు.ఈ గ్రామసభ లో తహసీల్దార్ సునీత ఎలిజబెత్ మాట్లాడుతూ కేశిరెడ్డిపల్లి రెవిన్యూ పరిధిలో వున్న రైతులందరు సర్వే జరిగే సమయంలో రైతులు స్వయంగా తమ భూముల వద్ద ఉండి హద్దులను చూపించి సర్వే అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.రీ సర్వే పూర్తయిన తర్వాత భూముల సరిహద్దులు స్పష్టంగా తేలి రైతులకు మరింత పారదర్శకమైన, ఖచ్చితమైన రికార్డులు అందుబాటులో వస్తాయని తెలిపారు.రీ సర్వే ప్రక్రియపై రైతులు అడిగిన వివిధ ప్రశ్నలకు సందేహాలకు సమాధానాలు ఇచ్చి ఎవరికి ఎలాంటి నష్టం జరగకుండా నిబంధనల ప్రకారం పారదర్శకంగా సర్వే జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవికుమార్, శిరీష మియాపూర్, సర్వేయర్ రాజశేఖర్ జిపిఓ లు బాలయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు నాగార్జునరెడ్డి, కేశిరెడ్డిపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

ధోకాకు మూడేండ్లు.. కాంగ్రెస్ సర్కార్ చేతిలో మోసపోయిన తెలంగాణ!

- మ్యానిఫెస్టో హామీలు నేటికీ నెరవేరలేదని బీఆర్ఎస్ నేత దొడ్డా రమేష్ ధ్వజం
- 100 రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీలకు అతీగతీ లేదని విమర్శ

దమ్మపేట నవంబర్ 18 (జనంసాక్షి):

అమలుకాని హామీలతో అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ,రాష్ట్ర ప్రజలను నమ్మించి వంచించిందని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసి మంగళవారంతో (నవంబర్ 17) మూడేండ్లు పూర్తయిన సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. 2023 నవంబర్ 17న 'అభయ హస్తం' పేరుతో ఆరు గ్యారెంటీలు,420 హామీలతో కూడిన మ్యానిఫెస్టోను కాంగ్రెస్ విడుదల చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి క్యాబినెట్ సమావేశంలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పి స్తామని, 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని నాడు ఢిల్లీ అగ్రనేతలు సైతం వచ్చి హామీ లిచ్చారని తెలిపారు. అయితే నేటికీ ఆ గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించలేదని మండిపడ్డారు.

ప్రజల ఆశలే పెట్టుబడిగా గాలం:

ప్రజల ఆశలను పెట్టుబడిగా మార్చుకొని అధికార పీఠాన్ని అధిష్ఠించిన కాంగ్రెస్,ఇప్పుడు హామీల అమలును తుంగలో తొక్కిందని దొడ్డా రమేష్ ఆరోపించారు. రైతు, యువజన, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ డిక్లరేషన్ల పేరుతో అన్ని వర్గాలను ఆకర్షించారని పేర్కొన్నారు.రైతు రుణమాఫీ, ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి సాయం,కౌలు రైతులకు భరోసా పూర్తిస్థాయిలో అందలేదని అన్నారు. మహిళలకు నెలవారీ ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్,గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు,నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా భరోసా కార్డులు వంటి కీలక హామీలు కార్యరూపం దాల్చలేదని విమర్శించారు.అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నిజరూపం బయటపడిందని, ఒక్కో హామీకి కొత్త నిబంధనలు, ఆర్థిక పరిమితులు, విడతల పేరుతో



మెలిక పెడుతూ కాలయాపన చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. మ్యానిఫెస్టో హామీలను నమ్మి ఓటేసిన ప్రజలకు నేడు ఎదురుచూపులే మిగిలాయని దొడ్డా రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో

ఉచిత మెగా వైద్య శిబిరం

179 మందికి ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలను విస్తరిస్తాం: రెడ్ క్రాస్ కమిటీ



ఖమ్మం, నవంబర్ 18 (జనంసాక్షి):

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ మలక్ పేట యశోద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో బుధవారం స్థానిక వీడీవోస్ కాలనీలోని రెడ్ క్రాస్ భవనంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపును ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సాగిన ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో యశోద హాస్పిటల్‌కు చెందిన నిపుణులైన వైద్యులు డాక్టర్ నరేష్ (ఆర్థో), డాక్టర్ మురళి (కార్డియాక్), డాక్టర్ భువన (ఆర్థో), డాక్టర్ తేజశ్రీ (జనరల్ మెడిసిన్), డాక్టర్ దుర్గా శ్రీ (గైనకాలజీ) పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి వచ్చిన 179 మందికి బీఎండీ , బీపీ, షుగర్, కార్డియాక్ మరియు ఇతర సంబంధిత వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కేవలం ఖమ్మం నగరానికే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గోంగూర వెంకటేశ్వర్లు (డాక్టర్ జి.వి.), సెక్రెటరీ కస్తాల సత్యనారాయణ, స్టేట్ ఎంసీ మెంబర్ కొల్లా రవీందర్, డాక్టర్ బి. శ్రీనివాసరావు, డాక్టర్ కిషోర్ రెడ్డి, కె. శ్రీనివాసరావు, కె. వేణుగోపాల్, రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులతో పాటు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని సేవలందించారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో

ఘనంగా వ్యాస రచన పోటీలు

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 18 (జనంసాక్షి)



ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం , ఖమ్మంలో పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ రచనా ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా మాట్లాడుతూ, విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించడం, భాషా పరిజ్ఞానాన్ని మరియు రచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు పుస్తక పఠనానికి కూడా సమయం కేటాయించాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాస రచన పోటీలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి చక్కని వేదికగా నిలుస్తాయని, చిన్న వయస్సు నుంచే చదవడం, రాయడం అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని చైర్మన్ పేర్కొన్నారు.విద్యార్థుల నుంచి లభించిన విశేష స్పందన పట్ల చైర్మన్ సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధితో పాటు విద్యార్థులు, యువతలో విజ్ఞానాభివృద్ధికి జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ, గ్రేడ్-ఎ గ్రంథపాలకులు సి. మాల్సూర్, గ్రేడ్-ఎఎఎ గ్రంథపాలకులు బాబు, వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పి. సంతోష్, ఇతర గ్రంథాలయ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మాలధారణ భక్తులకు అన్నదానం మహాభాగ్యం

మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

సూర్యాపేట(జనంసాక్షి): పరమ పవిత్రంగా భావించే కార్తీక మాసంలో వివిధ మాలధారణ స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో వివిధ మాలధారణ భక్తులకు సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మిలా మహదేవ్ విజయకుమారి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.పవిత్రమైన కార్తీక మాసంలో మాలధారణ భక్తులకు చేసే అన్నదానం ఎంతో సత్ఫలితాలను ఇస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది పెళ్లిరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎలుగూరి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఆలయ గురుస్వామి గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి,నరేంద్రుని విద్యాసాగర్, మట్టపల్లి రాధాకృష్ణ, వేంశెట్టి మధుసూదన్, మిర్యాల సంపత్, సోమేష్, తాళ్లపల్లి రామయ్య, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, ఆలయ అర్చకులు సతీష్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



హాలియా మున్సిపాలిటీలో నూతన చేయూత పింఛన్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ



హాలియా, జనంసాక్షి నవంబర్ 18: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన చేయూత పింఛన్ల కింద ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం హాలియా మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలకు ప్రభుత్వం చేయూత పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి స్త్రీలు తదితర అర్హులైన లబ్ధిదారులకు ఈ పింఛన్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం ఉచిత విద్యుత్తు మహిళలకు ప్రయాణం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో కొత్తగా 4.63 లక్షల మందికి చేయూత పింఛన్లు మంజూరు చేసిన నేపథ్యంలో నవంబర్ 12 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా మంజూరు పత్రాల పంపిణీ జరుగుతోంది. నవంబర్ 19న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పింఛన్ సొమ్మును నేరుగా జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.ఈ కార్యక్రమంలో అనుముల మండల స్పెషల్ ఆఫీసర్ సుసింధర్ రావు, హాలియా మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ మధు, మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌనీ రాజారమేష్ యాదవ్, కౌన్సిలర్లు, చిట్టిపోలు కరుణాసాగర్ కుందూరు వెంకటరెడ్డి చెరుపల్లి ముత్యాలు ప్రసాద్ నాయక్ కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్ల సలహాదారులు, పిల్లి ఆంజనేయులు ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల శ్రీనివాస్ యాదవ్,అధికారులు, పాల్గొన్నారు.

మోటకొండూరు పశు వైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలి

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి



మోటకొండూరు, నవంబర్ 18 (జనం సాక్షి): మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాలలో పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలని కోరుతూ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రేగు రమేష్ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేగు రమేష్ మాట్లాడుతూ... మోటకొండూరు మండల కేంద్రంలోని వెటర్నరీ ఆసుపత్రిలో పర్మినెంట్ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో పశువులు, లేగదూడలు రోగాల బారిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో వైద్యం అందక పశువులు మృత్యువాత పడుతున్నాయని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే పశు వైద్యశాలలో శాశ్వత ప్రాతిపదికన డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



ఎరువుల దుకాణంలో

ఏడీఏ బిక్షపతి ఆకస్మిక తనిఖీ

వలిగొండ, నవంబర్ 18 (జనంసాక్షి)

మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని భువనగిరి డివిజన్ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) బిక్షపతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని దుకాణ యాజమాన్యానికి సూచించారు.రైతులకు ఈ-పాస్ విధానం ద్వారానే ఎరువులు పంపిణీ చేయాలని, ఎరువుల యాప్‌లో ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే ఎరువులు అందించాలని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం ఎరువుల విక్రయాలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి పాల్గొన్నారు.

చేయూత పింఛన్ల మంజూరి పత్రాలు అందజేత



కనగల్లు, నవంబర్ 18 (జనంసాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకములో భాగంగా అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, గీతా , చేనేత కార్మికులు, వికలాంగులకు మంజూరైన పింఛన్ల పత్రాలను బుధవారం జి యడవల్లి,తురకపల్లి, అమ్మ గూడెం, దోరేపల్లి, పోనుగోడు, పగిడిమర్రి, లింగాలగూడెం, పర్వతగిరి, ఏమి రెడ్డిగూడెం గ్రామ పంచాయతీలలో అధికారులతో కలిసి స్థానిక సర్పంచులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుపు రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి రామచంద్రారెడ్డి, ఆర్టిపే జిల్లా సభ్యులు కుసుకుంట్ల రాజిరెడ్డి, ఆత్మ చైర్మన్ గోలి జగాల్ రెడ్డి సర్పంచులు పరసనబోయినవెంకటేశం, కటికనేని నళిని, నాగవెల్లి నాగమణి, కొండ రవళి,పులకరం అండాలు, కదిరి సైదులు, ఏమి రెడ్డి భూపాల్ రెడ్డి నెలగందరా సిముత్తయ్య ఏఎంసీ డైరెక్టర్ లు గౌనీ నరేష్, లింగయ్య, మాజీ సర్పంచ్ లు గోలి నర్సిరెడ్డి కటికనేని వెంకటేశ్వరరావు, కొండ అంజయ్య, బక్క రాజశేఖర్, బైరగోని శేఖర్, వెంకట్ రెడ్డి, రామచంద్రం, కొరిమి శంకర్, నాగవెల్లి సైదులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు. పాల్గొన్నారు.

క్రషర్ యజమాన్యం నిబంధనలు పాటించడం లేదని గ్రామస్తుల ఆరోపణ

గాజీనగర్ గ్రామంలో కంకర మిల్లుపై ఉన్నతాధికారుల గ్రామ సభ



కొండమల్లేపల్లి, నవంబర్ 18 (జనంసాక్షి): కొండమల్లేపల్లి మండల పరిధిలోని గాజీనగర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ అధికారులు లక్ష్యమని కొండమల్లేపల్లి తహసీల్దార్ నరేందర్ కుమార్ తెలిపారు. ఈ నెల 12న మండలంలోని గాజినగర్ గ్రామాన్ని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ సందర్శించిన క్రమంలో గ్రామానికి సమీపంలో గల కంకర మిల్లు నుంచి వెలువడే దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలుసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని పలువురు గ్రామస్థులు వారి దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన కమిషన్ సభ్యులు వెంటనే విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు కంకరమిల్లు నుంచి వచ్చే దుమ్ము వల్ల సమీపంలో గల పంట పొలాలు దెబ్బతింటున్నాయని, మిషన్ భగీరథ ట్యాంకులో దుమ్ము చేరి అనారోగ్యానికి గురవుతున్నామని, రాత్రి పగలు తేడా లేకుండా టిప్పర్లు తిరగడంతో రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయని తెలిపారు. సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్ రావు, సీఐ నవీన్ కుమార్, తహసిల్దార్ నరేందర్, ఎంపీడీవో స్వర్ణలత, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ ప్రత్యూష, గ్రామ సర్పంచ్ బుడిగపాక పార్వతమ్మ వెంకటయ్య, ఉప సర్పంచ్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వంగూరి పెద్ద నిరంజన్, బుడిగపాక ఉషయ్య, బుడిగపాక ఇదయ్య, ఇ. శ్రీను, మాడెం హరికృష్ణ, మైనింగ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్‌అండ్ బి, రెవెన్యూ శాఖల అధికారులు, జిపిఓలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భద్రతకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తిరుమలగిరి మండలంలో 587 మందికి చేయూత పింఛన్లు

35 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత



తిరుమలగిరి (సాగర్), నవంబర్ 18 (జనంసాక్షి):

ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం తిరుమలగిరి మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గద్దం సాగర్ రెడ్డిల చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను అందజేశారు. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలోని పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలకు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని పేర్కొన్నారు. తిరుమలగిరి మండల వ్యాప్తంగా మొత్తం 587 చేయూత పింఛన్లు మంజూరు కాగా, 35 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత లభిస్తోందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్ , ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లాలు నాయక్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శ్రీను నాయక్ ,స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు యాదవ్, ఆంగోత్ గోపాల్ నాయక్ , మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు ఎవరి కోసం స్థానిక యువతకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వడం లేదు

ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలకు ప్రత్యేక పారిశ్రామిక ప్రణాళిక ప్రకటించాలి

పారిశ్రామిక స్థితిగతులు, స్థానిక ఉద్యోగుల వివరాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్



చౌటుప్పల్ నవంబర్ 18 (జనంసాక్షి)

తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర పిఏసి సభ్యులు, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. పరిశ్రమలకు భూములు, నీరు, విద్యుత్, రహదారులు కల్పిస్తూ పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం, అదే ప్రాంతంలో చదువుకున్న స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని ప్రశ్నించారు.ప్రతి ఏటా వేలాది మంది యువత డిగ్రీ, పీజీ, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కోర్సులు పూర్తి చేస్తున్నప్పటికీ ఉపాధి లభించక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మూడు జిల్లాలకు ప్రత్యేక విజన్ అవసరం:

ఖమ్మం: వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, పత్తి, అటవీ ఉత్పత్తులు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లను ప్రోత్సహించాలి.

వరంగల్: టెక్స్‌టైల్, గార్మెంట్స్, ఐటీ, తయారీ రంగాలను అభివృద్ధి చేసి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి.

నల్గొండ: సిమెంట్, నిర్మాణ రంగం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను విస్తరించాలి.

ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు & ప్రధాన డిమాండ్లు:

మూడు ఉమ్మడి జిల్లాల్లో ప్రస్తుతం ఎన్ని పరిశ్రమలు ఉన్నాయి, వాటిలో ఎంతమంది స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చారో వివరిస్తూ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక అర్హత కలిగిన యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించే చట్టబద్ధమైన విధానం రూపొందించాలని, మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని కోరారు. నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ, మహిళలకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు, రైతులకు మార్కెట్ కల్పించే పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. భూసేకరణలో రైతుల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మూడు జిల్లాల పారిశ్రామిక స్థితిగతులపై పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో తక్షణమే సమీక్ష నిర్వహించాలని కోరారు. “మా పోరాటం పరిశ్రమలకు వ్యతిరేకం కాదు. స్థానిక యువతకు అన్యాయం జరగకూడదన్నదే మా ప్రధాన డిమాండ్. పరిశ్రమలు మన ప్రాంతంలో, ఉద్యోగాలు మన యువతకు, సంపద మన జిల్లాలకు దక్కాలి” అని డాక్టర్ శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

చేయూత పింఛన్ల పంపిణీ.. లబ్ధిదారుల హర్షం

○మండలంలో కొత్తగా 646 మందికి పింఛన్లు మంజూరు ○ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ○ పంపిణీ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి టి. శేఖర్



గుర్రంపోడు , నవంబర్ 18, (జనంసాక్షి)

ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ‘చేయూత’ పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి మరియు జిల్లా ఉద్యాన శాఖ అధికారి టి. శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు కొత్త పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే గుర్రంపోడు మండల వ్యాప్తంగా కొత్తగా 646 మంది అర్హులకు చేయూత పింఛన్లను మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ఆర్థికంగా భరోసా పొందుతారని, ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జె. మహేష్, మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) అంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, చలమల్ల జగదీశ్వర్ రెడ్డి, సూదిని జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది మరియు లబ్ధిదారులు హాజరయ్యారు. తమకు కొత్తగా పింఛన్లు మంజూరు కావడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.. ఉన్నత లక్ష్యాలు సాధించాలి

విద్యార్థులకు డీఎస్పీ ప్రసన్న కుమార్ సూచన



సూర్యాపేట (జనంసాక్షి):

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ సూచించారు. పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయి గౌతమి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ జీవితానికి పునాది అని, చెడు అలవాట్లతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. సైబర్ మోసాలకు గురైతే 1930కు ఫిర్యాదు చేయాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురైతే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ సీఐ వెంకటయ్య, సైబర్ క్రైమ్ సీఐ, షీ టీమ్స్ ఎస్ఐ, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలి

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య



పెన్‌పహాడ్, నవంబర్ 18 (జనం సాక్షి) :

ఎల్ నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్న సమయంలో వరి పంటకు ప్రత్యామ్నాయంగా నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ తోటలు సాగు చేసి ఆదాయం పొందాలని సూర్యాపేట జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని తూముల నవీన్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆయిల్ పామ్ తోటలు సాగు చేసి ఆదాయం పొందాలని సూచించారు.ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువని, కోతుల బెడద ఉండదని తెలిపారు. పంట దిగుబడిని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీలే కొనుగోలు చేస్తాయని తెలిపారు. వరి పంటకు సమృద్ధిగా నీరు లేని రైతులకు ఆయిల్ పామ్ పంట ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త చామకూరి నరేష్, ప్రాంతీయ ఉద్యాన అధికారిణి కట్ట స్వాతి, మండల వ్యవసాయ అధికారి అనిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల బుజంగారావు, సర్పంచ్ రవి, ఏఈవోలు వెంకట్ రెడ్డి, ప్రియాంక, ఉద్యాన విస్తరణ అధికారి యానాల సుధాకర్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ సిబ్బంది భవిష్య, లక్ష్మీనారాయణ, జైన్ డ్రిప్ డీసీవో మల్లేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ



మాడుగులపల్లి నవంబర్ 18 (జనంసాక్షి):

జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ (డి ఆర్ డి ఏ) నల్గొండ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని మాడుగులపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తరాల పంపిణీ కార్యక్రమం కన్నెకల్లు గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వంశీధర్, ఎంపీఓ సంగీతలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు సన్రాల నాగరాజు, పెద్ద కృపాకర్, కొత్త దశరథ, జూలకంటి నాగిరెడ్డి, వీరబోయిన నాగరాజు, బూర సరిత రమేష్, బ్రాహ్మణుల రోజా, రాయించు జానయ్య పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలపంచాయతీ కార్యదర్శులు మౌనిక,హరికృష్ణ,జానయ్య, సంతోష్,రమేష్, వెంకటేష్ ,కావ్య,శ్రవణ్ రెడ్డి,సంధ్యారాణి, ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ప్రశ్నించే గళాన్ని గెలిపించాలి

విప్లవాత్మక మార్పుకు నాంది పలకాలి:టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్



సూర్యాపేట(జనంసాక్షి):

ప్రస్తుతం రాష్ట్రంలో నిర్వీర్యమవుతున్న రాజకీయాలకు కొత్త ఊపిరి నింపడానికి ఉద్యమం నేపథ్యం కలిగిన తనను రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎందరో మహానుభావులు స్ఫూర్తితో తాను ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టినట్లు చెప్పారు.నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తీసుకొచ్చిన తెలంగాణను, ఉద్యమకారుల ఆశయాలను కొల్లగొట్టి కొందరు తెలంగాణను తమ చేతుల్లోకి తీసుకున్నారని ఆరోపించారు.నాటి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉద్యమకారుల ఆశలపై నీళ్లు చల్లిందని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే తీరును అనుసరిస్తూ ఉద్యమకారులను విస్మరిస్తున్నారని అన్నారు.బహుజనవాది, ఉద్యమ నేపథ్యం కలిగి మలిదశ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసిన తనను పట్టభద్రులు ఆదరించి, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ దళిత,పీడిత, బహుజనుల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేసిన బియన్.రెడ్డి, మల్లు స్వరాజ్యం, దేవులపల్లి వెంకటేశ్వరరావు, ఉప్పల మల్సూరు లాంటి ఎందరో మహానుభావులకు పుట్టినిల్లుగా నిలిచిన సూర్యాపేట జిల్లా త్యాగాలకు మారుపేరుగా నిలిచిందన్నారు.అటువంటి త్యాగాల నేపథ్యాన్ని తన ఒంట పట్టించుకున్న తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత సారథ్యంలో సామాజిక తెలంగాణ లక్ష్యంగా ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న నల్లమాస శ్రీకాంత్ గౌడ్ ను ఆదరించి గెలిపించాలని కోరారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన కవిత ఏ కారణం చేత బిఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వెళ్లిందో ప్రజలకు తెలుసన్నారు.ఉస్మానియా యూనివర్సిటీలో సాగించిన తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాల చరిత్రను శ్రీకాంత్ గౌడ్ కలిగి ఉన్నారని అన్నారు.రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు రావాలంటే శ్రీకాంత్ గౌడ్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమారాణి, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు సూరారపు కృష్ణవేణి, నాయకులు కేఎల్ఎన్ రావు, సైదిరెడ్డి,మాధవి, వైయస్సార్ సతీష్,కృష్ణ, ఉప్పలచారి,శ్యాం నాయక్, సంజీవ్,మహేష్,మనోజ్, జానీ, వజ్జే సాయి తదితరులు పాల్గొన్నారు.